ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 12, జూలై 2025 16 పేజీలు



## రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరిపై కేసు కొట్టివేత

2 లో..

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త
2014 సంవత్సరంలో శాసనసభ ఎన్నికలలో భూక్య రాంజీ సతీమణి కళావతికి ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే




# కాంగ్రెస్‌లో.. నాలుగు స్తంభాలాట

## జఠిలంగా మారనున్న సీట్ల కేటాయింపు

**అనుయాయుల కోసం మంత్రులు పోటాపోటీ**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌కు ముగ్గురు మంత్రుల అనుచరులు ఉన్నారు. అలాగే ఎంపీలు రేణుకా చౌదరి,రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా వ్యాప్తంగా వీరందరికి అనుచరులు ఉన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు రాష్ట్రప్రభుత్వం ప్రకటించగానే ఆశావాహులు మంత్రులు ఎంపీలు చుట్టూ ప్రదీక్షణ చేస్తున్నారు. వీరే కాక 10 అసెంబ్లీనియోజకవర్గాల్లోనూ ఎమ్మెల్యేలు అనుచరులు ఉన్నారు.అలాగే వీళ్లందరూ ఎమ్మెల్యేల సీట్లకై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో రాజకీయ కల్లోలం రేపుతుంది.

ఉమ్మడి జిల్లాలో మొత్తం ఉన్న స్థానాలు ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయితిల సర్పంచ్‌ల పదవులు 571, భద్రాద్రి జిల్లాలో 471, అలాగే ఎంపిటిసిలు ఖమ్మంలో 284, భద్రాద్రి కొత్తగూడెంలో 233,జెడ్పిటిసి స్థానాలు ఖమ్మం జిల్లాలో 20, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 ఉన్నాయి.మొత్తం కలిపి అన్ని రకాల పదవులు 1600 వరకు ఉన్నాయి.వీటిలో బిసి

2 లో..



# బఫర్ జోన్‌లో.. బహుళ అంతస్థులు

2వ పేజీలో...

- అనుమతులు లేకుండానే నిర్మాణం
- నోటీసులు ఇచ్చినా ఆగని వైనం
- బఫర్ జోన్ అని చెప్పినా వినని ప్రబుద్దులు
- ఐదుసార్లు నోటీసులు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** 'అది బఫర్ జోన్... ప్రమాదపుటంచున నిర్మాణాలు కట్టవద్దు... భవిష్యత్తులో మరింత ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి... వాగులు, నాళాలు, కాలువలు కబ్జా చేయవద్దు... అని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తున్నా కానీ ఎవరూ మాట వినడం లేదు. తమ ఇంటి పక్కన కొంచెం జాగా కనిపిస్తే చాలు వెంటనే జరుపుకొని తమలో కలుపుకునే రకాలు ఇప్పుడు తయారవుతున్నారు. బహుళ అంతస్తు పక్కనే మొర్రేడువాగు కాలువ ఉంది... భారీ వర్షాలు కురిస్తే ఆ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది... అయినా నిబంధనలను అతిక్రమించి ఓ వ్యక్తి ఏకంగా బహుళ అంతస్తు నిర్మాణాలు కట్టేశారు. ఇదేమిటని అధికారులు ప్రశ్నించినా కానీ మాట వినడం లేదు. దీనిపై కొంతమంది కోర్టుకు వెళ్లారు..

# మంత్రి పేరు చెప్పి 'లక్షలు'

2వ పేజీలో...

- రోజుకో మలుపు తిరుగుతున్న డొంకదారి పంచాయితీ...
- ఆక్రమించుకున్న వారి వద్ద నుంచే భారీగా వసూళ్లు



**కొత్తగూడెం, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పాటు కావడంతో గజం జాగా ఖాళీగా కనపడితే చాలు వెంటనే ఆక్రమించుకునేందుకు గద్దల్లా ఎగబడేందుకు ఆక్రమార్కులు సిద్దంగా ఉన్నారని చెప్పడానికి ఈ డొంకదారి విషయమే ఉదాహరణగా చెప్పడం తప్పడం లేదు... ఎందుకంటే రైతుల పొలాలకు వెళ్లేందుకు ఎన్నో ఏళ్ల నాటి డొంకదారి ఇప్పుడు మాయమైపోతోంది... మాకు న్యాయం చేయండి

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, జూలై 11, ప్రభాతవార్త
ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా విద్యాశాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్



2వ పేజీలో...

## కాంగ్రెస్‌లో నాలుగుస్థంభాలాట...

**(మొదటి పేజీ తరువాయి..)**

రిజర్వేషన్లు, ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు 60శాతానికిపైగా కేటాయించనున్నారు. దీంతో కాంగ్రెస్‌లో స్థానిక సంస్థల్లో పాగా వేసేందుకు స్థానికంగా ఉండే లీడర్లు అదినాయకత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారు. దీంతో కాంగ్రెస్‌లో గ్రూపులు మూడు పువ్వులు ఆరుకాయలుగా వీరాజిల్లుతుంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు,పాలుపోక క్యాడర్ ఎక్కడ దూరవైతదనే భయంతో ఆందోళనలో ఉన్నారు. ఈ సీట్ల కేటాయింపుల్లో ఏ ఒక్కరి ఇద్దరి ఆధిపత్యం సాగిన మిగతా నాయకులు తమ క్యాడర్ అంత దూరమై బలహీనపడతామనే భయంలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్‌లో నాలుగు స్థంభాలటా మొదలైంది. ఉమ్మడి జిల్లాలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనుచర గణం ఉంది. మధిర నియోజకవర్గంలో అయితే ఆయన ఇతరులను వేలుపెట్టనివ్వరు. కానీ ముఖ్యమంత్రి తర్వాత తమదే ఉపముఖ్యమంత్రి పదవిఉన్న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తమ ఆధిపత్యమే కొనసాగుతుందని ఆయన వర్గీయులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. దీంతో మల్లు భట్టి విక్రమార్క ఏ మేరకు ఇతర నాయకుల సయోధ్యతో ఏ మేరకు వెళ్లతారనే విషయాన్ని వేచి చూడాల్సిందే. అలాగే సీనియర్ మంత్రి మూడున్నర దశాబ్దాలుకు పైగా మంత్రిగా పనిచేస్తూ జిల్లాలో పట్టణాల నుంచి పల్లె వరకు సత్సంబంధాలు ఉన్న మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. ఆయన కూడా తన ఖమ్మంనియోజకవర్గంలో ఎవరిని తొంగి చూడనివ్వరు. కానీ ఉమ్మడి జిల్లాలో దశాబ్దకాలంగా తమను నమ్ముకొని ఉన్న క్యాడర్‌కు పదవులు ఇప్పించుకోవాల్సిన అవసరం ఉంది. ఏ మేరకు తుమ్మల నాగేశ్వరరావు తన అనుచరులకు సీట్లు ఇప్పిస్తారనేది అంతు చిక్కని ప్రశ్న. అలాగే మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూడా ఉమ్మడి జిల్లా అంతటా అనతి కాలంలోనే బలమైన క్యాడర్‌ను కలిగి ఉన్నారు. తన అనుచరులకు టిక్కెట్లు ఇప్పించుకునే విషయంలో పట్టుదలతో ఉండే నాయకుడు. పాలేరు నియోజకవర్గం వైపు ఎవరూ కూడా తొంగి చూడలేదు. కానీ ఉమ్మడిజిల్లాలోని 10 నియోజకవర్గాల్లో తన అనుచర గణానికి సీట్లు ఇప్పించుకోవాల్సిన అవసరం ఆయనకు ఉందని బాహటంగానే ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా జిల్లాకు చెందిన ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, రేణుకాచౌదరిలుకూడా తన అనుచరులకు టిక్కెట్లు కోరనున్నారు. రేణుకాచౌదరి ఉన్నట్లుండి శుక్రవారం ఖమ్మంలో ప్రత్యక్షమయ్యారు. ఆమె కార్యక్రమానికి తన వర్గీయులు మినహా ఎవరు పాల్గొనలేదు. చివరకు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ నుంచిమొదలుకొని జిల్లానాయకులు ఎవరూ ఆయన ప్రోగ్రాంలో కనిపించలేదు. దీంతో తన వర్గీయులకు సీట్లు ఇప్పించే బాధ్యత చూసుకుంటానని ఆమె హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒక వైపున రాష్ట్ర కాంగ్రెస్ హైకమాండ్ స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలే కాదు బీఆర్‌ఎస్, బీజేపీలకు ఒక్కస్థానంకూడా దక్కకూడదని సీరియస్‌గా ఆదేశాలు ఇచ్చినప్పటికి ఖమ్మంజిల్లా కాంగ్రెస్‌లో మాత్రం నాయకుల గ్రూపుల మధ్య కార్యకర్తలు చెల్లాచెదురై ఎవరికి వారు యమునా తీరులా వ్యవహరిస్తున్నారు. దీంతో కాంగ్రెస్‌కు స్థానికపోరులో కష్టాలు ఎదుర్కొక తప్పదని ఆపార్టీ సీనియర్లు పేర్కొంటున్నారు.

## బఫర్‌జోన్‌లో బహుళ అంతస్తు...

**(మొదటి పేజీ తరువాయి..)**

కానీ సదరు వ్యక్తులు తగ్గేదే లే అన్నట్లుగా... ప్రవర్తిస్తున్నారు...' ఇదేదో జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న మాట కాదండోయ్... జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీలో జరుగుతున్న తతంగం...

**- బఫర్ జోన్‌లో బహుళ అంతస్తు...**

బఫర్ జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని ప్రభుత్వం తాజాగా హైడ్రాను తీసుకొచ్చింది. అయితే ఎలాంటి అనుమతులు లేకుండానే కొంత మంది బఫర్ జోన్‌లో కూడా బ్రహ్మాండంగా నిర్మాణాలు చేసేసుకుంటున్నారు. ఇదే కోవలో శ్రీనగర్ పంచాయతీ పరిధిలో మొర్రేడువాగు పక్కన కనీసం పది అడుగుల దూరం, వంద మీటర్ల దూరం కూడా లేకుండానే ఇంటి నిర్మాణాలు చేసేస్తున్నారు. ఇదేమిటని అడిగితే నా ఇష్టం... నా జాగా.. అని సమాధానాలు చెప్పేస్తున్నారు. అయితే కొంత మంది అధికారులు మాత్రం వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంత దర్జాగా బహుళ అంతస్తుతో పాటు వాగు పక్కన జాగా వదలకుండా లిఫ్ట్ సైతం కట్టేసుకున్నారు. దీనిపై అధికారులకు చెప్పినా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు కొంత మంది కోర్టును సైతం ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందంటే మీరే ఆలోచించండి... సమస్య ఏ మేరకు ఉందో అని పలువురు అధికారులను నిలదీస్తున్నారు.

**- నోటీసులకే పరిమితమైన అధికారులు...**

బఫర్ జోన్‌లో ఇంటి నిర్మాణంపై సదరు అధికారులు నోటీసులు జారీ చేస్తున్నామని చెప్తున్నారు.. అయితే నోటీసులు ఇచ్చి తమ పని అయిపోయిందిలే అని అనుకుంటున్నారే తప్ప అసలు నోటీసు ఇచ్చిన తర్వాత ఎందుకు నిర్మాణం ఆపడం లేదు... అసలు కారణాలు ఏంటని ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఐదు సార్లు నోటీసులు ఇవ్వాలని తెలిసిన అధికారులకు ఒక్క సారైనా ఎందుకు నిర్మాణం ఆపించే ప్రయత్నం చేయలేదంటూ పలువురు నిలదీస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే అధికారులు వచ్చి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొని వెళ్తున్నారే తప్ప అసలు ఆ ఇంటి నిర్మాణాన్ని ఎందుకు ఆపు చేయించలేకపోతున్నారని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి బఫర్ జోన్‌లో ఇలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

**- ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు...**

బఫర్ జోన్ అంటేనే ప్రమాదం పొంచి ఉందని అర్థం. ప్రమాదం కొని తెచ్చుకోవద్దు... జాగ్రత్తగా ఉండండి... అంటూ ప్రభుత్వమే బఫర్ జోన్‌లో నిర్మాణాలు కూల్చివేస్తుంటే కొంతమంది అధికారుల కక్కుర్తితో, మరికొంత మంది అక్రమార్కుల అత్యాశతో అమాయకులు బలవుతున్నారని చెప్పక తప్పదం లేదు. బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలకు భవిష్యత్తులో ఏదైనా జరిగితే ప్రాణనష్టం, ఆస్తినష్టం కూడా జరిగే ప్రమాదం లేకపోలేదు. అయితే ముందే ఇవన్నీ గుర్తించి హెచ్చరికలు చేస్తున్నా కానీ ఎందుకు నిర్మాణాలు ఆపడం లేదు, బఫర్ జోన్‌పై జిల్లా అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలపై యాక్షన్ తీసుకోవాలని, ముందుముందు ఇలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**- ఐదు సార్లు నోటీసులు ఇచ్చాం : పంచాయతీ కార్యదర్శి వివరణ...**

ఈ విషయంపై శ్రీనగర్ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా... తాము ఆ బిల్డింగ్‌కు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదు. అదే విధంగా తాము ఇప్పటి వరకు ఐదు నోటీసులు జారీ చేశాము. ఇదే కాకుండా కొంత మంది ఈ బిల్డింగ్ విషయమై కోర్టుకు పోవడం కూడా జరిగింది.

## మంత్రి పేరు చెప్పి 'లక్షలు'...

**(మొదటి పేజీ తరువాయి..)**

మహాప్రభో అంటూ రైతులు గగ్గోలు పెడితే అసలు విషయం బయటపడింది. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి చాతకొండ పంచాయతీ కార్యాలయం వరకు వెళ్లే దొంకదారి మ్యాప్‌లో మాత్రమే కనపడుతోంది... కానీ కంటికి మాత్రం కనపడటం లేదు... ఎందుకంటే ఆ దొంకదారి మొత్తం కబ్జాకు గురైంది. గతంలో ఉన్న రహదారి ఇప్పుడు లేదు. ఎటెల్లిపోయింది... మా దారి మాకు చూపించండి అంటూ రైతులు వేడుకుంటే నామ మాత్రంగా అధికారులు సర్వే చేసి ఊరుకున్నారు... అయితే ఈ దొంకదారి పంచాయితీలో రోజుకొక కొత్త విషయం బయటపడుతోంది.

ఎవరికి వారు అందినకాడికి దోచుకునేందుకు ప్రయత్నిస్తుంటే... ఓ ప్రబుద్ధుడు మాత్రం ఏకంగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మంత్రి పేరు చెప్పుకొని దర్జాగా వసూళ్ల పరంపర ప్రారంభించినట్లు ఆరోపణలు కాదండోయ్.. అదే వాస్తవమని ప్రజలు చెప్పుకుంటున్నారు. గుడిలో గంటను చూపించి లింగాన్నే మింగేసే రకాలు ఇప్పుడు బయల్దేరినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీలో ఉన్నాం... తాము ఏం చేసినా చెల్లితుందిలే అనుకొని ఓ నాయకుడు మన తాత ముత్తాలు చెప్పే సామెత అయిన 'దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి' అనే విషయాన్ని నూటికి నూరుపాళ్లు నిజం చేసి చూపించారు...

**- మంత్రి పేరు చెప్పి 'లక్షలు'...**

ప్రస్తుతం తమ పార్టీయే అధికారంలో ఉంది. తాను ఓ మంత్రికి రైట్ హ్యాండ్. ఇక్కడ తాను ఏది చెప్పే అదే జరుగుతుంది. అధికారులు కూడా తన మాట వినక తప్పదు.. కాబట్టి ఈ దొంకదారిలో మీరు ఎవరెవరు ఎంతెంత కబ్జా చేసుకున్నారు, ఆ స్థలాల్లో నిర్మాణాలు చేసుకున్న వారు ఇలా అందరి వివరాలు నా దగ్గర ఉన్నాయి. కాబట్టి మీరు నాకు డబ్బులు ఇస్తే మీ పేర్లు బయటకు రాకుండా, మీకు ఎలాంటి నష్టం జరగకుండా చూసుకుంటా అంటూ బేరసాలాడుతున్నట్లు తెలుస్తోంది. పెద్ద పెద్ద భవంతులు నిర్మించిన వారి వద్ద నుంచి ఏకంగా లక్షలు వసూలు చేసుకొని తన జేబు నింపుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మంత్రి పేరు చెప్తే ఖచ్చితంగా ఇస్తారు... ఇక మంత్రి మాట ఏ అధికారి కూడా జవదాటడని అనుకొని సదరు నాయకుడు ఈ విధంగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు అందరూ చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా కానీ దొంకదారి పుణ్యమా అని ఓ నాయకుడు మాత్రం లక్షలు సంపాదించుకుంటే... బాధిత రైతులు మాత్రం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి దొంకదారి పంచాయతీ సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

## ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షి ంచారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, ఎఫ్.ఆర్.ఎస్. అమలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులు, ఎఫ్.ఎల్.ఎన్. పురోగతి తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..విద్యాశాఖపై ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, మౌళిక సదుపాయాల కల్పన, హెచ్ఆర్ పై పెట్టే ఖర్చుకు తగిన ఫలితం సాధించేలా పని చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లలకు మంచి విద్యా ప్రమాణాలు అందాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పంపిణీ చేసిన ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 15 నాటికి ప్రతి విద్యార్థికి రెండవ జత దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలల తనిఖీ సమయంలో విద్యార్థులు యూనిఫామ్ వేసుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలకు అవసరమైన వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల ఇండెంట్, ఇప్పటి వరకు మనం చేసిన పంపిణీ వివరాలు స్పష్టంగా నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో చేపట్టిన ఎన్రోల్ మెంట్, మౌళిక వసతుల కల్పన వివరాలు యూ.డి.ఐ.ఎస్.ఈ. లో మండల విద్యా శాఖ అధికారులు అప్ డేట్ చేయాలని అన్నారు. మండలాల వారీగా విద్యార్థులకు అవసరమైన బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు అప్ డేట్ యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు సి.ఎస్.సి. ద్వారా క్యాంపు పెట్టాలని అన్నారు. జూలై 18 నుంచి మండల స్థాయిలో ఆధార్ అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలని, ముందుగానే ఈ క్యాంపుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్ డేట్ అయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు ఆధార్ అప్ డేట్ చేసిన తర్వాత 100 శాతం అపార్ జనరేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 71 శాతం ఎఫ్.ఆర్.ఎస్. (ఫేస్ రికగ్నిషన్ సిస్టం) ద్వారా ఉపాధ్యాయుల, విద్యార్థుల నమోదు జరుగుతుందని అన్నారు. జీరో ఎఫ్ఆర్ఎస్, లో అటెండెన్స్ ఉన్న పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జిల్లా వ్యాప్తంగా కనీసం 95 శాతం ఎఫ్.ఆర్.ఎస్. విద్యార్థుల హాజరు శాతం ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు పాఠశాలలకు 3 రోజులు రాని పక్షంలో పాఠశాల నుంచి ఫాలో అప్ చేయాలని అన్నారు. హెడ్ మాస్టర్ ప్రత్యేక చొరవ కారణంగా రాబోయే 7 రోజులలో ఎఫ్.ఆర్.ఎస్. గణనీయంగా పెరగాలని అన్నారు. మన ఊరు మన బడి లో పెండింగ్ ఉన్న పెద్ద పనులు వివరాలతో రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్రతి విద్యార్థికి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష ్యంగా పని చేయాలని అన్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తన పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ అవసరమైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రతి నెల కాంప్లెక్స్ పరిధిలో విద్యా ప్రమాణాలు మెరుగుదలపై సమీక్షలు జరగాలని, దీనికి ప్రత్యేకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. పిల్లలు వర్క్ బుక్ ఉపయో గిస్తున్నారా లేదు చూడాలని అన్నారు. పిల్లలకు తెలుగు, ఆంగ్లం చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం రావాలని, అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు యుద్ధ ప్రాతిపదికన 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పదాలు చదవడం స్కిల్ పెంచడంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఎఫ్.ఎల్.ఎన్. క్రింద ఖమ్మం జిల్లాలో పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేసి బెస్ట్ ప్రాక్టీసెస్ డాక్యుమెంట్ చేస్తూ డిసెంబర్ నాటికి బుక్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి భవిత సెంటర్ లో అవసరమైన కనీస వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ , సీఎంఓ రాజశేఖర్, ఈఈ ఆర్ అండ్ బీ ఎం. పవార్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి పై కేసు కొట్టివేత

**(మొదటి పేజీ తరువాయి..)**

టికెట్ ఇప్పిస్తాననీ మోసం చేశారని ఆరోపిస్తూ ఖమ్మం కోర్టులో.. రేణుక చౌదరిపై ప్రైవేట్ కేసు దాఖలు చేసినది అనంతరం ఆట్టి కేసును ఎస్సీ ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం కోర్టు. వివారించింది పలువురు సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కాకపోవడంతో శుక్రవారం రేణుక చౌదరిని నిర్దోషిగా విడుదల చేస్తు ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి దేవినేని రాంప్రసాద్ రావు తీర్పు వెల్లడించారు. రేణుక చౌదరి తరఫున సీనియర్ న్యాయవాదులు ఎం. నిరంజన్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. నిర్దోషిగా వెల్లడించడం పట్ల ఖమ్మం కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

# రోడ్డు సమస్యను తాత్కాలికంగా పరిష్కారించిన.. ఆర్ అండ్ బి శాఖ అధికారులు

**- చొరవ చూపిన ఎమ్మెల్యే జారే**

అన్నపురెడ్డిపల్లి, జూలై 11(ప్రభాతవార్త):



అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో రోడ్డు మరమ్మతులు దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ చర్యలు తీసుకుంది.రహదారి తాత్కాలిక మర్మతులతో వాహనదారులుకు కోంత మేరకు ఉపశమనం కలిగింది. బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల నాయకుడు మొగిలి రామకృష్ణ.నిరసన వ్యక్తంతో వార్త దినపత్రికలో రోడ్డుపై ఏర్పడిన గుంతలకు మెక్షమెన్నడో..? అను శీర్షికన మంగళవారం ప్రచురితమైన వార్త. పాఠకులకు విధితమే. వాహనదారుల రోడ్డు సమస్యను పత్రికల్లో ప్రచురించిన వార్త కథనాలు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చోరవతో సంభందిత అధికారులు రోడ్డు మరమ్మతులకు గురువారం శ్రీకారం చుట్టించారు. రోడ్డు కింద భాగంలో డ్యామేజ్యైన సిమెంట్ పైప్లను తొలగించి.యాదా స్థానంలో కొత్త సిమెంట్ పైపులను పెట్టించి.మట్టి,కంకర్తో పుడ్పించారు.అన్నపురెడ్డిపల్లి



గ్రామపంచాయతీ సెక్రటరీ పాష. హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో బ్రిడ్జి దగ్గర్లోని రోడ్డుపై గుంతలకు గ్రామపంచాయితీ సిబ్బందితో కంకర్ చిప్స్ పోయించారు.రోడ్లు భవనాల శాఖ ఏఈ వివరణ: ప్రయాణికులకు రహదారిపై ఆటంకం కలగకుండా తాత్కాలిక మరమ్మతులు చేయించామని. ఏఈ సురేష్ అన్నారు. శాశ్వత పరిష్కారంకు ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రభుత్వ నిధులు మంజూరుతో త్వరలోనే మిగిలిన పనులు చేపట్టిస్తామని తేలియజేశారు.ప్రయాణికులకు కలిగిన రోడ్డు ఇబ్బందులను తొలగించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, సంబంధిత శాఖ అధికారులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.


వార్త
08 Jul 2025 - Page 6

రోడ్లుపై ఏర్పడిన గుంతలకు మెక్షమెన్నడో..?

- బిజెపి పార్టీ నాయకుడు రామకృష్ణ నిరసన

- రహదారులు భవనాలు శాఖ అధికారులు దృష్టి సారించి మరమ్మతులు చేయించండి

- బిజెపి పార్టీ నాయకుడు నిరసన

# కౌసర్ మస్జిద్‌లో వన మహోత్సవం

**- పాల్గొన్న మండల పంచాయతీ అధికారి ఖాన్**

చంద్రుగొండ ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామంలోని మస్జిద్ఎ కౌసర్ ( మస్జిద్ ) ఆవరణలో శుక్రవారం ముస్లింలు వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల పంచాయతీ అధికారి ఖాన్ పాల్గొని ముస్లింలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ విధిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు జీవకోటికి ప్రాణవాయువు అందిస్తూ వైరస్లను తొలగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జిద్ సదర్ సయ్యద్ రసూల్, నాయబ్ సదర్ సయ్యద్ బషార్ మియా,



ముస్లిం పెద్దలు సయ్యద్ అబ్దుల్ అలీం, సైదా, అతికుర్ రహ్మాన్, రఫీ, అబ్దుల్ ఖదీర్, ఇష్తఖార్, దస్తగీర్, రియాజ్, అజీజ్, ఆరీఫ్, ఇమామ్ సాబ్, పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులను కలిసిన వర్తక సంఘం

పినపాక ప్రభాతవార్త, జులై 11:





మండల పరిధిలోని ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో నూతనంగా ఏర్పడినా వర్తక సంఘం కమిటీ సభ్యులు అధ్యక్షుడు గుండు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు,సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎక్స్ రోడ్ అభివృద్ధికి తమ వంతు సేవలు అందిస్తూనే,పోలీస్ శాఖ కు సహకరిస్తూ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి చర్యలు చేపట్టబోమని అధ్యక్షుడు సురేష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో వర్తక సంఘం ఉపాధ్యక్షుడు గీద సాయి, ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, గౌరవ సలహాదారులు వెన్న భాస్కర్ రెడ్డి, వల్లబోజు లక్ష్మణాచారి, సభ్యులు గోసంగి సురేష్, పోలిశెట్టి మోహన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**- నేలకొండపల్లి పి.హెచ్ .సి వైద్యాధికారి డాక్టర్ ఎండి సన వెల్లడి**

నేలకొండపల్లి జూలై 11 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం ఏర్పడుతుందని నేలకొండపల్లి పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ ఎండి సన వెల్లడించారు. ప్రపంచ జనాభా దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం బుద్ధారం గ్రామం నందు నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఆరోగ్య




కార్యకర్త అల్లు సంధ్యారాణిని వైద్యాధికారి డాక్టర్ ఎండి సన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎండి సన మాట్లాడుతూ జనాభా అధికంగా పెరగడం వల్ల కలిగే దుష్ప్రణామాలను ఆమె చెప్పారు. జనాభా నియంత్రణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ఆమె వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్. శ్రావణ్ కుమార్ ,పి.హెచ్. సి హెచ్.ఈ.ఓ బి.వీరన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లారపు వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# గిరిజన యువతి ఆత్మహత్య

కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త :



వేధింపులు తాళ్ల లేక గిరిజన వివాహిత యువతి ఆత్మహత్యకు పాల్పడిన సం ఘటన కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో శుక్ర వారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివ రములు ఎస్సై బి.సాయి కు మార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.బాసిత్ నగర్ కు చెందిన తేజావత్ మోనిక (24) కు గత నాలుగు సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరు గ్రామానికి చెంది న సపావట్ కృష్ణ ప్రసాద్ తో వివాహం జరిగింది.వారికి ఒక కుమారుడు కూడా జన్మించా డు.కొంతకాలం వారి దాంపత్య జీవితం సజావుగానే సాగింది. కొద్దికాలం నుంచి మోనిక ను భర్త కృష్ణ ప్రసాద్,అత్త రామ్ కి, ఆడబిడ్డ కృష్ణవేణి లు శారీర కంగా మానసికంగా వేధిస్తు న్నారు.వారి వేధింపులు భరిం చలేక పుట్టింటికి వచ్చింది.భర్త, అత్త,ఆడబిడ్డ వేధింపులు భ రించలేక ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.ఈ సంఘటన వివరాలను పేర్కొం టూ మృతురాలి తండ్రి తేజావత్ వీరన్న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహా నికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సాయి కుమార్ తెలిపారు.

# ఎరువుల విక్రయాల్లో కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు..

**- ఏవో శ్రీనివాసరావు**

సత్తుపల్లి జూలై 11 ప్రభాతవార్త :



రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల అమ్మకాల విషయంలో దుకాణం దారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి వై శ్రీనివాసరావు హెచ్చరించారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన ఆయిల్ ఫామ్ రైతు సంఘం నాయకులు మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ఓ ఎరువులు షాపు వద్దకెళ్లి మ్యూరిట్ ఆఫ్ పొటాస్ (ఎంఒపి) ఎరువు కావాలని అడగటంతో దుకాణం దారుడు స్టాకు లేదని చెప్పటంతో ఈ విషయం పూర్ణచంద్రారెడ్డి వ్యవసాయ శాఖ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. రైతు ఫిర్యాదు మేరకు పట్టణంలోని ఎరువులు షాపులను వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పై విధంగా ఎరువులు షాపుల యజమానులకు హెచ్చరికలు జారీచేశారు. మండలంలో ఎరువులు విషయంలో కొరత లేదని ప్రస్తుతం 170 టన్నుల యూరియా, 140 టన్నుల పొటాస్, 130 టన్నుల డి ఏ పి, 500 టన్నుల మిశ్రమ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏ డీలరు అయినా స్టాకు ఉంచుకొని లేదని చెప్పి లింకు పద్దతి ద్వారా ఎరువులు విక్రయిస్తే డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీనివాసరావు హెచ్చరించారు. ఎరువులు కొరత ఉందని ఎవరైనా ఫిర్యాదులు చేయదలుచుకుంటే ఈ దిగువ ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఏవో శ్రీనివాసరావు కోరుతున్నారు. ఏవో శ్రీనివాసరావు నెంబర్ 8977748723, వ్యవసాయ విస్తరణ అధికారులు ఫోన్ నెంబర్లు డి నరేష్,9281036987, (సత్తుపల్లి) కే ఆశాజ్యోతి,9281036988(తుంబూరు ) ఎస్ అనూష 9281036986,( కాకర్లపల్లి ) ఐ సాయి వసంతి, 9281036985( బేతుపల్లి ) పై నంబర్లకు సమాచారం ఇవ్వగలరని శ్రీనివాసరావు కోరుతున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చుంచుపల్లి, జూలై 11 - ప్రభాతవార్త:

శనివారం రోజున 33/11కేవీ చుంచుపల్లి సబ్ స్టేషన్, చుంచుపల్లి ఫీడర్లపై మరమ్మత్తుల చేయడం కారణంగా విద్యానగర్, రామాంజనేయ కాలనీ, రామ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, గాంధీ కాలనీ, ఏరియాలలో ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావునా విద్యుత్ వినియోగదారులు మాతో సహకరించగలరని అధికారులు కోరారు.

# గోదావరి కరకట్ట మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

**-కెచ్చెల రంగారెడ్డి**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : గోదావరి నదికి వరద పెద్ద ఎత్తున పెరుగుతున్న నేపథ్యంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకుడు కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ... భద్రాచలం పట్టణ ప్రజలు ముఖ్యంగా కొత్త కాలనీ,అశోక్‌నగర్ కాలనీ, ఎటపాక గ్రామం ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కరకట్టకు కట్టిన గోడలు కూలిపోయిన చోట్ల ,కృంగిపోయిన ,చోట్ల కట్ట మధ్యలో పగిలిన చోట్ల వెంటనే రిపేర్ చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రభుత్వాన్ని చేశారు. లేని యెడల తర్వాత జరిగే దుష్పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈరోజు వరద పెరుగుదల గురించి పత్రికల ద్వారా తెలుసుకొని పార్టీ ప్రతినిధిలే కాకుండా వరద బాధితులుగా ,బాధ్యతతో ఒక ప్రతినిధి బృందం పర్యటించి పరిశీలించిందని, కరకట్ట ఉత్తరం వైపు కట్ట మధ్యలో భారీ బీటలు కరకట్ట గోడలు కూలిపోవడం కట్టకు పేర్చిన రాళ్ల మట్టి కుంగిపోయిన దృశ్యాలు కనపడ్డాయని, ఒకచోట ఇప్పటికే నీరు లీకు అవుతున్నదని, వరద ఉధృతితో భద్రాచలం పట్టణానికి పొంచి ఉన్నదని, ఈ స్థితిలో కరకట్ట ఉండడానికి ప్రభుత్వం సంబంధిత అధికారుల తీవ్ర నిర్లక్ష్యమే కారణమని, ఇది సరికాదని, కనుక వెంటనే ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన తక్షణమే సహాయ చర్యలు, పునరావాస చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటన బృందంలో ఆ పార్టీ డివిజన్ నాయకులు దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్, భాస్కర్, బుర్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద పెరుగుతున్న గోదావరి

**-దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద 17.5 అడుగులకు చేరుకున్న వరద నీరు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : గోదావరి నది ఎగువ కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది పొంగి ప్రవహిస్తుంది. దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద క్రమేపీ గోదావరి నీటిమట్టం పెరిగింది. పర్ణశాలలోని పుష్కరఘాట్‌ల వద్దకు వరద నీరు చేరింది. శుక్రవారం సాయంత్రం దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద 15.5 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరింది. ఎగువన ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు గోదావరి నదిలోకి క్రమేపీ నీరు చేరడంతో గోదావరి పొంగి ప్రవహిస్తుంది. దుమ్ముగూడెం మండలంలోని నది పరివాహక గ్రామాలైన పర్ణశాల, కాశీనగరం, ఎల్.ఎన్.రావుపేట, సున్నంబట్టి, తదితర గ్రామాల ప్రజలు గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు పరివాహక గ్రామ ప్రజలకు తెలిపారు. ఇదిలా ఉండగా దుమ్ముగూడెం గ్రామం వద్ద ఉన్న కరకట్టను ఇరిగేషన్ శాఖ అధికారులు గురువారం పరిశీలించిన సంగతి తెలిసిందే. దుమ్ముగూడెం గోదావరి కరకట్టను ఉన్న స్లూయిస్ వద్ద గోదావరి నీరు స్లూయిస్ నుంచి గ్రామంలోకి రాకుండా ఇరిగేషన్ అధికారులు ఇసుక బస్తాలతో పటిష్ట పరిచారు.



## కాయకల్ప అవార్డుకు చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎంపిక

**-హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఐటిడిప పీవో**

చర్ల, ప్రభాతవార్త : ఉత్తమ ప్రమాణాలు, వసతులు కలిగిన ఆసుపత్రులకు ఇచ్చే కాయకల్ప అవార్డుకు చర్ల ప్రభుత్వ ఆసుపత్రి ఎంపికైనట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సాయివర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రి కొత్తదైనప్పటికి పూర్తి స్థాయిలో 30 పడకలకు సంబంధించిన బిల్డింగ్ లేనప్పటికి ఆసుపత్రి పట్టుదలతో డీసీహెచ్ఎస్ ప్రత్యేక పర్యవేక్షణలో సిబ్బంది కష్టపడి పనిచేశారని, డీసీహెచ్ఎస్ డా.రవిబాబు, భద్రాచలం సూపరింటెండెంట్ డా.రామకృష్ణ సూచనలతో ప్రత్యేకంగా నియమించబడిన హెడ్ నర్స్ రాజ్యలక్ష్మి ఈ కాయకల్ప ఎసెస్‌మెంట్ సంబంధించిన ఏర్పాట్లు చూశారని తెలియజేశారు. ఈ అవార్డులో ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉవదని, ఈ అవార్డు ద్వారా ఆసుపత్రి సిబ్బంది మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ఈ సారి రాష్ట్ర స్థాయి అవార్డు సాధించడానికి సాయశక్తుల ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిప పీవో బీ.రాహుల్, డీసీహెచ్ఎస్ బీ.రవిబాబులు హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.

## ఫారెస్టు అధికారుల దాడులు ఆపాలి

**-పోడు రైతులకు పట్టాలు మంజూరు చేసి రైతు బంధు ఇవ్వాలి**

**-కారం పుల్లయ్య, బత్తుల వెంకటేశ్వర్లు**

సారపాక, ప్రభాతవార్త : బూర్గంపాడు సోంపల్లి పంచాయతీ పరిధిలో బుడ్డ గూడెం గ్రామంలో పోడు రైతుల సమావేశం సీపీయం పార్టీ నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య, సీపీయం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ... గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారులు జోక్యం ఉండకూడదని, గత 35 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న బుడ్డ గూడెం ఆదివాసి గిరిజనులకు ఫారెస్ట్ వేదింపులు ఆపాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఐటీడీఏ పీవో ఆఫీసు ముందు ధర్నా ఆందోళన చేస్తామని తెలిపారు. తక్షణమే ఐటిడిఏ అధికారులు చొరవ తీసుకుని పోడు భూములకు పట్టాలు మంజూరు చేసి రైతు బంధు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం నాయకులు కుర్సు వెంకటేశ్వర్లు, మీడియం పుల్లయ్య, కుర్సు సైదమ్మ, శాంతమ్మ, మడకం నాగమణి, సోడే సీత, తాటి శాంతమ్మ, తాటి వీరభద్రమ్మ, మడకం సుశీల, కారం సుజాత ,తాటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## వాహనం ఢీ కొని వృద్ధురాలి మృతి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామానికి చెందిన కనుకు వెంకటమ్మ (60) అనే వృద్ధురాలిని శుక్రవారం కూల్‌డ్రింక్స్ తీసుకువెళ్తున్న వాహనం ఢీ కొట్టడంతో మృతిచెందింది. మృతురాలు వెంకటమ్మను కూల్‌డ్రింక్స్ తీసుకుని వెళ్తున్న టాటా ఏసీ వాహనం ఢీ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఈ మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సారపాక, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలంలోని సారపాక పరిధిలో గల 33/11 కేవీ సబ్ స్టేషన్లో ఫీడర్ల అత్యవసర మరమ్మత్తులు లో భాగంగా శనివారం విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడనుందని సారపాక ఏఈ జీ.ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సారపాక1 మరియు సారపాక 2 ఫీడర్ మరియు సారపాక పరిధిలో ఉన్న అన్ని కాలనీలకి ఉదయం 08:00 గంటల నుండి ఉదయం 09:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని, కావున విద్యుత్ వినియోగదారులు త్రాగునీరు మరియు అవసరాలకు వినియోగించే నీటిని మరియు అత్యవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోని విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.




## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మారుతి పారామెడికల్ కాలేజ్ నందు లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం అధ్యక్షురాలు కమల రాజశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ వి.జయభారతి మాట్లాడుతూ ... అధిక జనాభా వలన భూమికి కలుగు భారం దాని వలన జరుగు నష్టాలు విద్యార్థులకు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు జిఎస్ శంకర్రావు, యోగి సూర్యనారాయణ, గట్టు వెంకటాచారి, సిహెచ్ రామలింగం, టీ.వీ.చారి, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు పాల్గొనగా.. ప్రోగ్రామ్ చైర్మన్‌గా సోమశేఖర్ పరిమి వ్యవహరించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 54వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రత్యేక వికాస్ పాఠశాల హాస్టల్ నందు జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రొట్టెలు, బిస్కెట్స్,పండ్లు కేకు ముక్కలను పిల్లలకు పంచారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాలకు వెనకబడిన వర్గాలకు ఆశాజ్యోతి రాష్ట్ర ప్రజలకు నేనున్నాను అనే భరోసా ఇచ్చే నాయకుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ నిడదవోలు నాగబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్, జిల్లా నాయకులు జాలారపు శ్రీను,మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్రావు, ముక్కెర కోటేశ్వరి, బోడ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ఉపేందర్, ఉపాధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు పిసి కేశవ్, వనమా వెంకన్న, దురుసోజు పాండురంగ చారి, కనసాని శ్రీనివాస్, కెల్లా అప్పారావు, మేకల రామారావు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు ఎరువుల షాపులపై అధికారులు చర్యలు తీసుకోవాలి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలో చింతగుప్ప గ్రామంలో జరిగిన ఏఎస్పీ ముఖ్యనాయకుల సమావేశంలో సొందే మల్లుదొర మాట్లాడుతూ ... దుమ్ముగూడెం మండలంలో కొందరు ఎరువుల షాపుల యాజమాన్యం మార్కెటింగ్ లైసెన్స్ లేకుండా విచ్చలవిడిగా నకిలీ విత్తనాలను, పురుగుమందులను అమాయక రైతులకు అంటగడుతూ పబ్బం గడుపుతున్నారని, వాటిపై విచారణ జరిపించి వారిపై చర్యలు తీసుకోవాలని అగ్రికల్చర్ అధికారులను డిమాండ్ చేశారు. అనుమతులు లేని ఎరువుల షాపుల వద్ద అమాయక రైతులు నకిలి విత్తనాలు పురుగుమందులు కొని నష్టపోయి లబోదిబో అంటున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో వరస సర్వేశ్వరావు, కారం విజ్ఞేశ్, సంపత్ కుమార్, వీరాస్వామి, రామయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలి

**- అదనపు కలెక్టర్ విద్యా చందన**

కొత్తగూడెం, జూలై 11 – ప్రభాతవార్త:





వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మండలంలోని పలు గ్రామాలను సందర్శించి వన మహోత్సవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మైలవరం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం అదే గ్రామంలో రైతు లక్ష్మీనర్సు పొలంలో మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ మునగ మొక్కను నాటి ప్రారంభం చేశారు. తర్వాత మైలారం గ్రామంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మునగ, వెలగా, ఉసిరి మొక్కలను నాటి విద్యార్థులలో పర్యావరణం పై మరియు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాల ఆవరణంలో నిర్మించిన కమ్యూనిటీ మ్యాజిక్ సోక్ పిట్‌ను పరిశీలించి, శుభ్రత పట్ల అవగాహన కల్పించే విధంగా దీనిని వినియోగించుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పోషకాహారం, వృద్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మైలవరం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీను మరియు గట్టుమల్ల నర్సరీలను సందర్శించిన ఆమె మొక్కల లభ్యతను పరిశీలించారు. ఆయా నర్సరీల్లో వివిధ రకాల మొక్కల నిల్వలు, పంపిణీ విధానాలు, మొక్కల ఆరోగ్యం తదితర అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీఒ, పంచాయతీ కార్యదర్శులు, ప్లాంటేషన్ మేనేజర్ రాజు, ఏపీవో, ఈసీ, టి ఏ, ఎఫ్ ఏ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విత్తనాల సేకరణలో ఆసక్తి చూపిన విద్యార్థికి ప్రోత్సాహం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 11 – ప్రభాతవార్త:



విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణవాతావరణ సమతుల్యత, చెట్ల పెంపకం పట్ల పూర్తి అవగాహన కలిగించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాఠశాల విద్యార్థులచే విత్తనాల సేకరణ అనే వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టారు. దీనికై బహుమతులను కూడా ప్రకటించారు. కొత్తగూడెం మండలంలోని రెండు కాంప్లెక్స్ లలో రామవరం, కూలీలైన పాఠశాలలు విజేతలుగా నిలువగా, మండల స్థాయిలో రామవరం ప్రథమ స్థానంలో నిలిచింది. కాగా కూలీలైన పాఠశాల 10వ తరగతి విద్యార్థి సంతోష్ కుమార్ స్వయంగా ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ 30 రకాల విత్తనాలను సేకరించాడనే సమాచారంతో మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్, విద్యార్థి గూర్చి తెలుసుకొని ప్రోత్సాహిస్తూ నూతన వస్త్రాలు, స్టడీ మెటీరియల్, బూట్లను బహుకరించారు. తండ్రి కూలీ అయిన తరగతిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల హర్షం ప్రకటిస్తూ, పట్టుదలతో కష్టపడి చదువుతూ ఉన్నత భవిష్యత్తును సాధించాలన్నారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో విద్యా జాగృతి ఉద్యమం...

**- జెఐహెచ్ అధ్యక్షుడు మాజీద్ రబ్బాని**

రుద్రంపూర్, జూలై 11 – ప్రభాతవార్త:



చదువుతోనే సమాజ సంస్కరణ, అభివృద్ధి సాధ్యం... జ్ఞాన వ్యాప్తి తోనే సమాజం మంచి మానవతా విలువలు పెంపొందించ వచ్చని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ రామవరం అధ్యక్షుడు మాజీద్ రబ్బానీ అన్నారు. పెనగడప పంచాయతీ లోని గౌతం పూర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన చరిత శ్రీ , శ్రావ్య , నాగలక్ష్మి అనే ముగ్గురు విద్యార్థినులకు జమాతే ఇస్లామి హింద్ తరుపున సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ కులమతాలకు అతీతంగా ప్రతియేటా విద్యా జాగృతి ఉద్యమం లో భాగంగా పేద విద్యార్థులు చదువుకునేలా ప్రోత్సాహిస్తుంది అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురికి జమాత్ సభ్యులు అబ్దుల్ బాసిత్ కూతురు సాదియా జ్ఞాపకార్థం మొమెంటోస్ , తాటిపల్లి సేవ ట్రస్ట్ సహకారం తో నూతన దుస్తులు అందజేశారు, ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ వారు ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఏదో ఒక రూపంలో సహాయసహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు మోలానా అంజత్, హమీద్, షబ్బీర్, షమీం, తాజుద్దీన్, షేక్ అబ్దుల్ బాసిత్, మన్నా షహరీష్, టీచర్లు కరీముల్లా, శాంతి శ్రీ, శశికళ, బాలుసార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

కొత్తగూడెం టౌన్, జూలై 11 – ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగక్రిష్ణ, బయ్య అభిమన్యులు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నాయకులతో సమావేశమవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగకృష్ణ, బయ్య అభిమన్యు మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న సైన్స్ విద్యార్థులకు సరైన ప్రయోగశాలలు లేకపోవడంతో వారు ప్రయోగాలు చేయడంలో వెనుకంజలో ఉన్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వైఖరిని వారు ఖండించారు. కళాశాలలలో మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలో ఉండుట కారణంగా గోడలు తడిచి విద్యార్థులు కరెంట్ షాక్కు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వాటి స్థానంలో అదనపు గదులు అదన భవనాలు నిర్మించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం టౌన్ నాయకులు సాయి సంతోష్ , కళాశాల నాయకులు అంజి , విగ్నేష్ , భరత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సేవలు విస్తృతం కావాలి.

కొత్తగూడెం టౌన్, జూలై 11 – ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సేవలు విస్తృతం కావాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన కార్యవర్గం సామాజిక సేవలో ముందుండాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, ట్రెజరర్ జయకుమార్, నరేంద్రుల రుషి, పల్లిపోతు శ్రీనివాస్, కూరా శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు గౌస్, పోశం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, సీతారామ్, ఐ. రాజేశ్వరావు, మల్లయ్య, నాగరాజు, గోరె బాబు, నజీర్, పవన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని సన్మానించారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

కొత్తగూడెం, జూలై 11 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీని నిర్వహజించారు. జనాభా సంబంధిత సమస్యల గురించి అవగాహన పెంచడానికి, ఆరోగ్యకరమైన కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రోత్సహించడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ముర్రేడు వాగు నుండి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డీఎంహెచ్వో డాక్టర్ ఎస్. జయలక్ష్మి జెండా ఊపి రైల్వే స్టేషన్‌లో ముగించారు. గమ్యస్థానానికి చేరుకున్న తర్వాత, డాక్టర్ ఎస్. జయలక్ష్మి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. చిన్న కుటుంబ నిబంధనలను అవలంబించడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. కుటుంబ నియంత్రణ యొక్క తాత్కాలిక పద్ధతులను ప్రోత్సహించాలని, కుటుంబ పరిమాణం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచాలని, మహిళల పోషక స్థితిని మెరుగుపరచాలని, బాల్య వివాహాలను నివారించడానికి చర్యలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆమె సమాజాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధువన్ (ప్రోగ్రామ్ ఆఫీసర్), డాక్టర్ యు. తేజశ్రీ (మెడికల్ ఆఫీసర్), ఎంఎల్హెచ్పిలు, పర్యవేక్షక సిబ్బంది, ఆశాలు, ఎఎన్ఎంలు సహా వివిధ ఆరోగ్య సంరక్షణ అధికారులు, సమాజ కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. డిప్యూటీ డిఎం హెచ్ఓ ఫైజ్మోహియుద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాధ్యతాయుతమైన కుటుంబ నియంత్రణ, ఆరోగ్యం మరియు విద్య ద్వారా మహిళల సాధికారత పట్ల ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఈ ర్యాలీ ఒక ముఖ్యమైన అడుగుగా పనిచేసింది.

## వన మహోత్సవంలో డీఆర్‌డీవో విద్యాచందన

లక్ష్మీదేవిపల్లి, జూలై 11 – ప్రభాతవార్త:



మండలంలోని మైలారం గ్రామపంచాయతీలో శుక్రవారం వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ ప్లాంటేషన్, కుంజ లక్ష్మీనర్సు మునగ ప్లాంటేషన్, హై స్కూల్లో కమ్యూనిటీ సోక్ పిట్టు, ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొని మొక్కలు నాటారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్ ను విజిట్ చేసి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, హార్టికల్చర్ సూపర్వైజర్ రాజు, ఏపీఓ, ఈసీ, టి ఏ, గ్రామస్తులు హాజరైనారు.

## అనుమతులు లేకపోతే చర్యలు తీసుకుంటాం

**- ఆహార భద్రత నియమాలు ఖచ్చితంగా పాటించాలి**

**- జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు**

పాల్వంచ టౌన్, జూలై 11 – ప్రభాతవార్త:





హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు, ఏజెన్సీలు, డీలర్ల నిర్వాహకులు ఖచ్చితంగా అనుమతులు తీసుకోవాలని, ఆహార భద్రత నియమాలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ పట్టణం, సారపాక, భద్రాచలంలో ఉన్న వివిధ ఆహార ఏజెన్సీలు, డీలర్స్, బేకరీలను జిల్లా డెసిగ్నేటెడ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ వాకా మధువరుణ్, నూతనంగా నియమితులైన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శరత్‌లు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఆహార భద్రత నియమాలను, ప్రమాణాలను పాటించాలని, ఆహార నియమాలు పాటించని వారికి నోటీసులను జారీ చేశారు, హోటల్స్, ఆహార ఏజెన్సీలకు, ఆహార డీలర్స్ లకు బేకరీలకు సంబంధించిన అనుమతుల కొరకు వెబ్‌సైట్ ద్వారా స్వతహాగా గాని, లేదా మీసేవ కేంద్రంనకు వెళ్లి ఆన్లైన్ లో అప్లయ్ చేసుకోవాలని సూచించారు. మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు, లైసెన్స్ లేకుండా ఎవరైనా ఆహార వ్యాపారులు, మాంసాహార విక్రయదారులు, బార్ అండ్ రెస్టారెంట్, వైన్ షాపుల, మినరల్ వాటర్ ప్లాంట్స్, నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోనబడతాయని హెచ్చరించారు. ఇతర సమాచారం కొరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం కలెక్టరేట్ నవభారత్ నకు వచ్చి సంప్రదించాలని చెప్పారు, ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చరిత్రాత్మకం

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- "పాల్వంచలో కొత్వాల నాయకత్వం లో సంబరాలు"**

పాల్వంచ టౌన్, జూలై 11 – ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చరిత్రాత్మకం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించడాన్ని హర్షిస్తూ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు జరిపారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కృతజ్ఞతా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచిపెట్టారు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జూడో యాత్ర సందర్భంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని హామీ ఇచ్చారని, దాని ప్రకారమే ప్రభుత్వం ఆర్డినెన్స్ తేనున్నదన్నారు. బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని కొత్వాల అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీని ప్రోత్సహించాలని గెలిపించాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, ఆర్టీఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, బాలు నాయక్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, జమ్ముల రాజశేఖర్, వాసు మల్ల సుందర్రావు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, గంధం నరసింహారావు, సాంబయ్య, మాలోత్ కోటి నాయక్, మస్నా శ్రీనివాసరావు, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, మురారి, పద్మ, కామాచారి, బానోతు బాలాజీ నాయక్, దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, పి వెంకటేశ్వర్లు, భూక్యా ప్రసాద్, బానోతు కుమార్, మాలోత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి..

పాల్వంచ టౌన్, జూలై 11 – ప్రభాతవార్త:



జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను నట్టేట ముంచుతున్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై చర్య తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం బాసోజితండా గ్రామంలో జరిగిన గిరిజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలలు ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, టెక్నో, లిటిల్ ఫ్లవర్ ఇలా రకరకాల ముద్దు పేర్లతో దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. అడ్మిషన్ ఫీజు, సాధారణ ఫీజు, అదనపు యాక్టివిటీలు, బుక్స్, డ్రెస్సులు ఇలా రకరకాల పేర్లతో లక్షల్లో దండుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలలో గతంలో ఫీజుల నియంత్రణకు సోమేశ్ కుమార్ కమిటీ సిఫారసులు చేసిన పాటించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

దమ్మపేట రూరల్, జూలై 11 ప్రభాతవార్త :

మండలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమత్తుల కారణంగా దమ్మపేట, మండలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రకటన ద్వారా తెలిపారు.





## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**- ఎంఈవో కృష్ణయ్య**

లక్ష్మీదేవిపల్లి, జూలై 11 – ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని లక్ష్మీదేవిపల్లి మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రెండు మొక్కల నాటి వాటిని సంరక్షించాలని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అభినందించారు. రానున్న రోజుల్లో ఇదేవిధంగా సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిరుపతమ్మ, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కోశాధికారి శ్రీశైలం జయ కుమార్, సీనియర్ లయన్ మెంబర్ కూర శ్రీధర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

పాల్వంచ టౌన్, జూలై 11 – ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం ఈవో రజనికుమారి ఆదేశాల మేరకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి నివేదన, నీరాజన మంత్రపుష్పం, తదితర పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో వనమహోత్సవం

పాల్వంచ టౌన్, జూలై 11 – ప్రభాతవార్త:



మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయం ఆవరణలో శుక్రవారం వన మహోత్సవం నిర్వహించారు. జెడ్పీ సీఈవో నాగలక్ష్మీ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఇంకుడు గుంత నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత, డీఈ రామకృష్ణ, ఏపీవో పోరండ్ల రంగా, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్రి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, శనిగరపు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకంపై సాంస్కృతిక సారధుల ఆటపాట

ముదిగొండ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా కలెక్టర్ సారధ్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాంస్క ృతిక సారధి కళాకారులచే ఇందిరా మహిళా శక్తి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కళాజాత కార్యక్రమం జిల్లాలోని ముదిగొండ మండలం సువర్ణాపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు స్వయం శక్తి సంఘాలుగా ఎదిగి మహిళా సాధికారతను పెంపొందించాలనే భావనతో మహిళలకు ఈ పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులను, ఇసుక ర్యాంపులను, పెట్రోలు బంకులను స్వయం సహాయక సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా ఎదగటం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. మహిళలు సమాజంలో ఎక్కడ ఆర్థికంగా ఎదుగుతారో అక్కడ గౌరవంగా తల ఎత్తుకొని బ్రతకటానికి వీలుంటుందని తెలంగాణ సాంస్క ృతిక సారధి కళాకారులు తమ ఆటపాట మాట ద్వారా మహిళలను చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు నలగాటి సుధాకర్ రావు, పరకాల అజయ్, పీడియాల లక్ష్మణ్, కొమ్ము రమేష్, మాచర్ల కృష్ణ, కొండ్రు జ్యోతి అదేవిధంగా మండల సమాఖ్య సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కల్పన, కమ్యూనిటీ కోఆర్డినేటర్ హరికృష్ణ, గ్రామ దీపిక ఉమ, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు సరిత, కమిటీ సభ్యులు, గ్రామ సమాఖ్య ఆర్జీబి సంఘ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**- ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో కమిషనర్**



మధిర జూలై 11 ప్రభాతవార్త :

వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రజలు తమ ఇంటి పరిసరాలు ఇళ్లలో పరిశుభ్రతను పాటించి దోమల నిర్మూలనతో వ్యాధులకు దూరంగా ఉండాలని కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కోరారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని పలు వార్డులలో కాలువల కూడిక తీతల కార్యక్రమాలను, పరిసరాల పరిశుభ్రత చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత వర్ష కాలంలో డెంగ్యూ, మలేరియా , టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇళ్లలో వాడకంలో లేని కూలర్లు, తొట్టిలు టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. 12వ వార్డు లో తడి పొడి చెత్తను వేరు చేయుట గురించి మహిళలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్, శానిటరీ ఇన్స్పెక్టర్ శివకృష్ణ, వార్డు ఆఫీసర్ లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## జానకిపురం క్రాస్ రోడ్ నందు స్త్రీటి క్యాంటీన్ ప్రారంభం

బోనకల్, ప్రభాతవార్త:



జానకిపురం క్రాస్ రోడ్ నందు చిన్నబి రవల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ మెంబర్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యుడు కోటపర్తి ప్రమీల సతీష్ నూతనంగా ఏర్పాటు చేసిన స్త్రీ టీ క్యాంటీన్ ప్రారంభోత్సవం చేసిన మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గౌరవనీయులు శ్రీ కర్నాటి రామకోటేశ్వరరావు( కోటి) స్త్రీటీ క్యాంటీన్ ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలోపాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాలపల్లి ప్రేమ్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ బద్రు నాయక్, సతీష్,చిన్న బీరవల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు చంద్ర శ్రీ లక్ష్మీ కిరణ్, చిన్నబీరవల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గత్తం బాలరాజు, కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్స కట్ల సంజీవరావు, భూషి శివాజీ, బుద్ద భూపాల్, ఖమ్మం పాటి యోహాను, ముల్లపాటి అబ్రహం,తోటమాల రవి, గుజ్జు రాజేంద్రప్రసాద్, గత్తం పున్నారావు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

**- పాఠశాల పరిశుభ్రతను పాటించాలి**

**- కూర కాయ మొక్కలు నాటిన జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా**

బోనకల్, ప్రభాతవార్త:



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం పెట్టాలని జిల్లా పరిషత్ సీఈఓ దీక్షారైనా అన్నారు. శుక్రవారం ముష్టికుంట్ల గ్రామపంచాయతీకి హాజరై శానిటేషన్ డ్రైడే కార్యక్రమములను ఆమె పరిశీలించినారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు హాజరై పదవ తరగతి పాఠశాల ఉత్తీర్ణతా శాతం పాఠశాలలు విద్యార్థులకు ఉపయోగపడు సైన్సు ల్యాబ్ , మ్యాథమెటిక్స్ ల్యాబ్ డిజిటల్ క్లాస్ రూమ్స్ ను పరిశీలించినారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకుని వారికి కావలసిన వసతులను పర్యవేక్షించినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బందికి పరిశుభ్రత పై వివరించుచూ శుభ్రత పాటించి నాణ్యమైన రుచికరమైన భోజనమును పిల్లలకు మెనూ ప్రకారం అందచేయవలసిందిగా ఆదేశించినారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి కిచెన్ గార్డెన్ ను పరిశీలించి పిల్లలకు ఉపయోగపడే కూరగాయల మొక్కలను పెంచవలసిన దిగా ఉపాధ్యాయులకు పలు సూచనలు జారీ చేసినారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంపీఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**- తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా**

మధిర జూలై 11 ప్రభాతవార్త:



గ్రామాలలో అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అనర్హులకు కేటాయించిన ఇందిర మహిళను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మంద సైదులు మాట్లాడుతూ కనీసం ఇల్లు సెంటు భూమిలేని పేదలు ఒంటరి మహిళలు వికలాంగులు రేకుల షెడ్ లో ఉండే పేదలు మొదటి దఫాలో ఇల్లు కేటాయిస్తామని ప్రభుత్వం, అధికార పార్టీ నాయకులు చేసిన వాగ్దానం ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తుంగలో తొక్కి సాధారణ ప్రజలకు మొండి చేయి చూపించారన్నారు. గ్రామాలలో ప్రకటించిన లిస్టులను గమనించి లబ్ధిదారులు తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు తమ పార్టీలోకి వస్తే ఇల్లు ఇస్తామని డబ్బులు ఇస్తే ఇల్లు ఇస్తామని అప్పుగా డబ్బులు ఇస్తే ఇల్లు ఇస్తామని లేదంటే అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు అధికారులు అర్హులను అనర్హులుగా అనర్హులను అర్హులుగా తారుమారు చేస్తున్నారని విమర్శించారు. ఇంత జరుగుతున్నా మధిర మండలంలో పేదల పక్షాన కమ్యూనిస్టులు తప్ప మాట్లాడే వారే కరువయ్యారని అన్నారు.ప్రజా పాలన పేరుతో పాలన సాగిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇందిరమ్మ అవినీతి కమిటీల పర్యవేక్షణతో ప్రజాపాలన కాస్త అవినీతి పాలనగా రూపాంతరం చెందుతుందని వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ల జాబితాను రూపొందించి లబ్ధిదారుల ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అనర్హులు జాబితాలో గుర్తించినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని, అలాగే అర్హుల జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతూ ఉంటుందని సిపిఎం నాయకులు తెలిపారు. తాసిల్దార్ ఇచ్చిన హామీ మేరకు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మండల నాయకులు ఒట్ల శంకర్రావు గౌరాజు ధనలక్ష్మి బొజినేని వెంకట నరసయ్య వాడిత్య లాలు అంగడాల అమరయ్య నాయుడు శ్రీరాములు మిరియాల నాగేశ్వరరావు వడ్లాణపుమధు ఎలిజాల గోపి నాథ్ వజ్రమ్మ మదార్ బీ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం గోపాలరావు మృతి



మధిర జూలై 11 ప్రభాతవార్త :

సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెం గోపాలరావు (65) శుక్రవారం మృతి చెందారు. మండల పరిధిలోని మాటూరుపేట గ్రామానికి చెందిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందు శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మండలంలో సీనియర్ నాయకులుగా ఉంటూ చివరి వరకు పార్టీలోనే కొనసాగిన ఈయన మృతి పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ నివాళులర్పించారు. ఆయన అంతిమ సంస్కార కార్యక్రమం శనివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## టీబీ వ్యాధి పై శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకట్

బోనకల్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం పెడియాట్రిక్, టిబి వ్యాధి పై బ్లాక్ లెవెల్ టి ఓ టి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో 014 సం. ల పిల్లలో టిబి వ్యాధి లక్షణాలు, లక్షణాలు గుర్తించడం, గుర్తించిన వారికి చేయ వలసిన పరీక్షలు, టిబి వ్యాధిని గుర్తించటం లో ఆశ/ ఏఎన్ఎం/ ఎమ్ ఎల్ హెచ్ పీ ల బాధ్యత గురించి సూపర్వైజర్ లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ల లకు ఆర్ బి ఎస్ కే టీం వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టీబీ అలెర్ట్ ఇండియా సంస్థ నుండి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వెంకట్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంటయ్య, మధిర ఎస్ టి ఎస్ సందీప్, బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శిరీష, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమాదేవి, సుజాత, హెల్త్ సూపర్వైజర్ లు దానయ్య, శోభ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు గ్రామాలకు శాపంగా మారిన గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు...?

-అడుగడుగునా అధికారుల నిర్లక్ష్య ధోరణి..?

-అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మించి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్లు..!

-పదిహేను నెలలుగా చిన్నమునగాల, దుద్దిపూడి గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు...!

-అధికారులు, కాంట్రాక్టర్లకు విన్నవించినా పట్టింపు కరువు..

-అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని గ్రామల ప్రజలు వేడుకోలు..

**కొణిజర్ల జూలై 11ప్రభాత వార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెరుగైన ప్రజా రవాణా సౌకర్యం కల్పించి, రోడ్డు ప్రమాదాలను నివారించే లక్ష్యంతో జాతీయ రహదారుల అనుసంధానం చేయడంలో భాగంగా తెలంగాణా రాష్ట్రంలో చేపట్టిన ఖమ్మం,దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి ప్రారంభానికి సిద్ధమైంది.కానీ, అదే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పుణ్యమాని కొనిజర్ల మండల పరిధిలో చిన్నమునగాల,దుద్ధిపూడి గ్రామాల ప్రజలకు మాత్రం శాపంగా దాపరిండంతో,వారి ఇక్కట్లపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం. వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండల పరిధిలో గల చిన్నమునగాల, దుద్దిపూడి గ్రామాల గుండా ఖమ్మం, దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి హైవే రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మించినారు. కానీ అదే రోడ్డు నిర్మాణంలో భాగంగా చిన్నమునగాల, దుద్దివూడి గ్రామాలకు అనుసంధానంగా ఉన్న బీటీ రోడ్డుకు గతంలో ఉన్న వాగు వంతెనను గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు కాంట్రాక్టర్లు కూల్చి, దాని స్థానంలో మరో





వంతెన నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేయడంతో చేతులు దులుపుకున్నట్లుంది. సుమారు 15 నెలలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణంలో పురోగతి కనిపించక పోవడంతో అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్య ధోరణి అడుగడుగునా కనబడుతుందనే సందేహం. ఇలా బ్రిడ్జికి అనుసంధానంగా మట్టిపోయకుండా అసంపూర్తిగా వదిలేయడం,ప్రస్తుతం వర్షాలకు అ రెండు గ్రామాలకు రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోవడంతో, ప్రజలు పొలం పనులకు, రాకపోకలు కొనసాగించడానికి నానా అవస్థలు పడుతుండడంతో, గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు శాపంగా మారిందని వాపోతున్నారు. ఇట్టి విషయమై సంబంధిత గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు కాంట్రాక్టర్లు, అధికారులకు అనేక సార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న నాధులే కరువైనరాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి రాకపోకలు కొనసాగేలా చూడాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళా .. ఆర్ అండ్ బి ఏఈ వసుంధర..

రెండు గ్రామాల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా నిలిచిన బ్రిడ్జి పనుల విషయమై స్థానిక కొణిజర్ల మండల ఆర్ అండ్ బి ఏఈ వసుందర తో ఫోన్లో వివరణ కోరగా సమస్య నా ద్రుష్టికి వచ్చిందని, అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసే బాధ్యత సంబందిత గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు కాంట్రాక్టర్లు,అధికారులదేనని, హైవే రోడ్డు డీఈతో మాట్లాడినామాని, ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరితగతిన బ్రిడ్జి,రహదారి పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకుంటామని తెలిపారు.

# పెట్రోల్ బంకుల్లో నిబంధనలకు నామాలు...!

-షోకేస్ లో బొమ్మల దర్శనమిస్తున్న గాలి మిషన్లు..!

-కానరాని సౌకర్యాలు పట్టించుకోని అధికారులు..!

**వైరా జూలై 11 ప్రభాతవార్త:** పెట్రోల్ బంకు యజమానులు కనీస సౌకర్యాలు కనిపించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వాహనదారులకు బంకుల్లో వసతులు ఏమాత్రం కనబడటం లేదు.రోజురోజుకు పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్న వివిధ రకాల పన్నుల పేరిట టాక్స్ వసూలు చేస్తున్న ప్రభుత్వాలు బంకుల్లో సౌకర్యాలపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదు. భద్రతా చర్యలు కూడా బంకుల్లో ఏమి కనపడటం లేదు అని వినియోగదారులు వాపోతున్నారు.నిబంధనల ప్రకారం ప్రతి బంకుల్లో గాలి నింపే మిషన్ ఉండాలి. కొన్ని బంకుల్లో పనిచేయని





మిషన్లు వినియోగదారులకు దర్శనమిస్తున్నాయి. వాన దారులకు గాలి ఉచితంగా నింపాలి. కానీ బంక్ యజమానులు ఖర్చుతో కూడుకున్న పనిగా భావించి వాటిని ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

### కానరాని రక్షణ చర్యలు.!

వినియోగదారులకి ఎండ,వర్షం దూర ప్రాంతాల నుంచి ప్రయాణం చేసే వారి కొరకు విశ్రాంతి షెడ్యూలు నిర్మించాలి. పెట్రోల్ బంకుల్లో మూత్రశాలలు, త్రాగునీరు వినియోగదారులకి అందుబాటులో ఉంచాలి.ప్రమాదాలు జరిగితే నీటి ట్యాంకులు, ఇసుక బకెట్లు అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలి. పెట్రోల్ బంకుల్లో ఫస్ట్ ఎయిడ్ చికిత్స కిట్లు, డీజిల్ పెట్రోల్ ధరలు మరియు బంకు యజమాని ఫోన్ నెంబర్లు ధరలు బోర్డుపై రాసి ఉంచాలి. కానీ పెట్రోల్ బంక్ యజమానులు ఇవేమీ పాటించకుండా నిబంధనలను తుంగలో తొక్కిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పెట్రోల్ బంక్ నిర్వాహకులపై చర్యలు తీసుకొని సరైన సౌకర్యాలు కల్పించాలని వాహనదారులు వినియోగదారులు కోరుతున్నారు.

### తనిఖీలు ఎక్కడ..!

పెట్రోల్బంకుల్లో సేవలపై సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. తనిఖీలు కూడా చేయడం లేదు.పెట్రోల్ బంకుల వద్ద వినియోగదారులు తమకు జరిగిన నష్టంపై ఆందోళన చేసినప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్న అధికారులు ఆ తర్వాత ఆటువైపు కన్నెత్తి చూడడం లేదు.బంకుల్లో ఉండాల్సిన సౌకర్యాలు పై అధికారులు తనిఖీ చేసి లేకుంటే జరిమానా విధించవచ్చు.లేదా బంకులను కొద్దిరోజులు మూసివేయవచ్చు.

# విద్యార్థుల బేస్ లెవెల్ విద్యబలోపేతం అవ్వాలి

-హెచ్ఎం, వార్డెన్, సబ్జెక్టు టీచర్లు సమన్వయంతో పనిచేయాలి

-ఐటిడిఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల బేస్ లెవెల్ విద్యా బలోపేతం కావడానికి హెచ్ఎం వార్డెన్ సబ్జెక్ట్ టీచర్లు సమన్వయంతో ఉండి రూపొందించిన ఉద్దీపకం వర్క్ బుక్ జిపిఎస్ పిల్లలకే కాకుండా ప్రైమరీ లెవెల్ పిల్లలకు కూడా నేర్పించి వారి యొక్క విద్య బలోపేతం అయ్యేవిధంగా శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం బీఈడీ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రధానోపాధ్యాయులతో గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల విద్యాభివృద్ధికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలు మరియు వారిలో నైపుణ్యాలు పెంపొందించడానికి ఉద్దీపకం వర్క్ రూపొందించి చాలా వరకు ఫలితాలు సాధించామని, ఈసారి ప్రైమరీ లెవెల్ విద్యార్థులకు కూడా ఇంగ్లీషు గణితంలో వారి సామర్థ్యాలు మెరుగుపడేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే పాఠశాలలకు సరఫరా చేసిన నోటుబుక్కులు టెక్స్ట్ బుక్కులు యూనిఫామ్ లు వెంటనే సరఫరా చేయాలని, నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం తాజా కూరగాయలతో వంట చేసి వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రతి ఇన్స్టిట్యూషన్ కి 8 రకాల వైద్య పరికరాలు ఉండే విధంగా మెడికల్ కిట్లు, సంబంధిత ఏఎన్ఎం లకు సరఫరా చేస్తున్నామని, మీ దగ్గరలో ఉన్న పిఎస్సి డాక్టర్లతో వారికి అవగాహన కల్పించి పిల్లలు అస్వస్థకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు చేసే విధంగా చూడాలని అన్నారు. పిల్లలు మానసికంగా, శారీరకంగా మేధాశక్తి పెరిగే విధంగా ప్రతిరోజు జరిగే పీరియడ్ లతో పాటు ఎక్స్ట్రా పీరియడ్ గా క్విజ్, వ్యాసరచన పోటీలు, నాటికలు, ఏకపాత్రాభినయంలు, డ్రాయింగ్ పెయింటింగ్ వంటి అలాగే బాలికలకు కుట్లు అల్లికలు వంటి నేర్చుకునే విధంగా వారికి ప్రతిరోజు అవగాహన కల్పించాలని అన్నారు.మంచినీటిపరంగా ప్రతి పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆర్ఓ ప్లాంట్లు లేనిచోట వేడి చేసిన నీటిని మాత్రమే విద్యార్థులు తాగేలా చూడాలని, మైనర్ రిపేర్లు కానీ, ఆర్ఓ ప్లాంట్ రిపేర్లు ఉంటే ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపించాలని అన్నారు. దసరా సెలవుల తర్వాత పదవ తరగతి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి హెచ్ఎం వార్డెన్ టీచర్లు నెలకొకసారి రివ్యూ చేసుకొని ప్రైమరీ స్కూల్లో డల్ గా ఉన్న విద్యార్థులను గమనించి వారిని విద్య పరంగా నిష్ణాతులు అయ్యే విధంగా చూడాలని అన్నారు. ఏటీడీవోలు, హెచ్ఎంలు మీ పరిధిలోని పాఠశాలల్లో విజిట్ చేసినప్పుడు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ సక్రమంగా అమలవుతున్నది లేనిది గమనించాలని వాటి యొక్క ఫీడ్ బ్యాక్ తప్పనిసరిగా తనకు సమర్పించాలని అన్నారు. ప్రస్తుతం మన భద్రాచలం పేరు రాష్ట్రం మొత్తం మారుమోగుతున్నదని 10వ తరగతి ఫలితాల్లో కూడా మంచి విజయం సాధించామని ఇదే విజయ యాత్రను కొనసాగించి మన పేరు పదిలంగా ఉండేలా చూడాలని తెలుపుతూ 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు హెచ్ఎం లకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏ సీఎం ఒలు రాములు, రమేష్, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ మరియు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా ఆధార్ క్యాంపు ద్వారా 3,700కి పైగా ఆధార్ సమస్యలకు పరిష్కారం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, జూలై 11 – ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపులు ప్రజల నుండి విశేష స్పందనను పొందాయి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒకప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన ఈ మెగా క్యాంపు ద్వారా వేలాది మంది పౌరులు తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకున్నారు అన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపు ద్వారా మొత్తం కొత్త నమోదులు – 489, వయోవృద్ధుల సేవలు – 45, వికలాంగుల నమోదు – 12, ట్రాన్స్జెండర్ నమోదు – 1, బయోమెట్రిక్, ఇతర అప్డేట్లు – 602, జనన తేదీ సవరణ లు – 5, ఆధార్ రద్దు కేసులు – 2 సాధారణ ఎంక్వయిరీలు – సుమారు 50 మరియు మొత్తం – 3,772 సమస్యలను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపకు పదివేలకు పైగా ప్రజలు వచ్చారని ఆయన తెలిపారు. వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి, ధ్రువీకరణ పత్రాలు తీసుకొని మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచించారు. చాలా రోజులుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో ఆధార్ సమస్యలను ఈ



ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ద్వారా వారి సమస్యలు తక్షణమే పరిష్కరమయ్యాయి అన్నారు. మండలాల వారీగా నిర్వహించే మెగా ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఆధార సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. నీ మెగా ఆధార్ క్యాంపును విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన రాష్ట్ర యుఐడిఐ బృందం మరియు ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది మరియు ఐటీ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# మూడు బంగారు పతకాలు సాధించిన గారపాటి సూర్య

**-మాజీ ఎంపీ నామ అభినందనలు**
**-గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి మాజీ ఎంపీ నామ**

ప్రభాతవార్త/ఖమ్మం :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ (సూర్య) విద్యారంగంలో అరుదైన ఘనత సాధించారు. 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచిన సూర్య, ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మూడు బంగారు పతకాలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాద్ లో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావును తన కార్యాలయంలో గారపాటి సూర్య మర్యాదపూర్వకంగా కలిశారు. సూర్య సాధించిన విజయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణమని, చదువు ద్వారా యువత ఎంత ఉన్నత స్థాయికి చేరగలరో సూర్య సాధించిన విజయం మంచి ఉదాహరణ అని ప్రశంసించారు. గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి అని పేర్కొంటూ మూడు బంగారు పతకాలను నామ తన చేతుల మీదుగా మరోసారి సూర్య మెడలో వేసి, అభినందన పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు సేవా దృక్పథం కలిగి ఉన్న యువకుడిగా సూర్యను అభివర్ణించారు. సూర్య విద్యార్హతలు విద్యార్థులకు న్వార్తిదాయకంగా నిలుస్తున్నాయి అన్నారు. తన లాగే ఒ



సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన సూర్య చిన్న వయసులోనే గ్రామ స్థాయిలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి, ఉప సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించటం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని, గతంలో పదిహేడవ లోక్ సభ లో ఎంపీ గా ఉన్నప్పుడు సూర్య దిశా కమిటీ సభ్యునిగా మందలపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేసారని గుర్తు చేసుకున్నారు. గారపాటి సూర్య విద్యపై ఉన్న శ్రద్ధ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతోనే ఈ స్థాయికి ఎదగగలిగారని నామ అన్నారు. తన విద్యను సమాజానికి ఉపయోగపడేలా మలచుకోవాలని ఆశయంతో ముందుకు సాగుతున్న సూర్య ఇప్పటికే పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కంప్యూటర్స్ లో రెండు, ఎలక్ట్రానిక్స్, న్యాయశాస్త్రం లో ఒక్కోటి చొప్పున నాలుగు డిగ్రీలు పూర్తిచేసి ప్రస్తుతం న్యాయశాస్త్రంలో డాక్టరేట్ చేయడం కోసం పరిశోధనలు కొనసాగిస్తున్నానని నామకు తెలిపారు. నామ మాట్లాడుతూ...ఈవిధంగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన యువత విద్య, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఈస్థాయికి ఎదగడం అందరికి ప్రేరణనిచ్చే విషయం అని నామ అన్నారు. ఉమ్మడి జిల్లాలో యువతకు సూర్య ఒక మార్గదర్శకంగా నిలవాలన్నారు. సూర్య మాట్లాడుతూ... తనకి ఈ గుర్తింపు కేవలం తన వ్యక్తిగత శ్రమ వల్ల మాత్రమే కాదు, తన కుటుంబం, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల మద్దతుతో సాధ్యమైందన్నారు. తనకి మార్గదర్శకుడిగా ఉన్న నామ గారితో భవిష్యత్ లో సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనుకుంటున్నాను అని చెప్పారు. గారపాటి సూర్య ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యతో పాటు తన సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎందరో అభాగ్యులకు అండగా నిలుస్తూ వారి ఆకలి తీరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన చదువు ద్వారా సుదూర గమ్యాలను చేరగలమన్న సందేశాన్ని సూర్య విజయగాథ అందిస్తున్నది, నామ గారి ఆశీస్సులతో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.




## కలెక్టర్ ను కలిసిన ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి రమేష్

ఖమ్మం జూలై 11, ప్రభాత వార్త:
ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్, శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డిఎస్పీ యు. వెంకన్న బాబు, డీఎస్పీ ఇంటిలిజెన్స్ భద్రాద్రి కొత్తగూడెం, సిహెచ్. శ్రీనివాసరావు, వై.వి. ప్రసాద్ జోనల్ ఇన్స్పెక్టర్స్ ఖమ్మం, హరి సింగ్ జడ్ఎస్ఐ భద్రాద్రి కొత్తగూడెం, ఎం. శ్రీనివాసరావు ఏఎస్ఐ, విజయ్, హెచ్ సి తదితరులు వున్నారు.



## ఖమ్మంలో తెలంగాణ యోగ సంఘం ద్వితీయ రాష్ట్ర మహాసభలు

ఖమ్మం కల్చరల్ జూలై 11 ప్రభాతవార్త:



ఈనెల 13న ఖమ్మం కవిత మెమోరియల్ కాలేజీలో జరగనున్న తెలంగాణ యోగా సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మరికంటి వెంకట్ కోరారు. శుక్రవారం ఏర్పాటుచేసిన యోగా సాధకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి 200మంది యోగ ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు . ఈ మహాసభలో యోగ విద్యను పాఠ్యాంశంగా కేజీ నుండి పీజీ వరకు పెట్టాలని ఆయన కోరారు. యోగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు మహాసభలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని తెలిపారు యోగ శిక్షకులు సాధకులు యోగా ఉత్సాహికుల ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ బి వెంకట్ గురుదక్షిణ ఫౌండేషన్ శిక్షకులు మాస్టర్ కోమాకుల సీతారాములు పంజాల ఐలయ్య ఏ .దామోదర్ సిహెచ్. కల్పన కే. జ్యోతి ఎం.సృజన తదితరులు పాల్గొన్నారు

## గోల్డెన్ స్టార్ ఆవార్డ్స్ ఫోరం టి.జి.కో ఆర్డినేటర్ గా మాలతి

ఖమ్మం కల్చరల్ జూలై 11ప్రభాతవార్త:



అంతర్జాతీయ అవార్డీ,వి ఎం ఎన్ కల్చరల్ ఆర్గనైజేషన్ఖమ్మం ఫౌండర్ వంజా మాలతి గోల్డెన్ స్టార్ అవార్డ్స్ ఫోరం తెలంగాణ కో ఆర్డినేటర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆమె నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ ఈ ఫోరం ద్వారా కళారంగంలో నిష్ణాతులైనవారికి ప్రతిభ ఆధారంగా అవార్డులు అందజేయబడతాయని తెలిపారు. ఆమె నియామకం పట్ల ఖమ్మం సాంస్కృతిక సంస్థలు హర్షం వ్యక్తం చేశాయి.

## స్మార్ట్ కిడ్జ్ లో ఉత్సాహంగా వన మహోత్సవం

**మొక్కలు నాటిన చిట్టి చేతులు.**

**ఆకట్టుకున్న వన మహోత్సవ అవగాహన ర్యాలీ.**

ఖమ్మం విద్యా విభాగం జూలై 11, ప్రభాత వార్త :



పర్యావరణాన్ని పరిరక్షించాలని కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలని సందేశం ఇస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు శుక్రవారం వన మహోత్సవాన్ని బాధ్యతాయుతంగా, ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో , పాఠశాల మైదానంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా పాఠశాల విద్యార్థులు తమ చిట్టి చేతులతో పలు రకాల మొక్కలను నాటారు.తాము వివిధ రకాలుగా సేకరించిన మొక్కలను ప్రత్యేకంగా గుంతలు తీసి ఆ గుంతల్లో పూల మొక్కలు, పండ్ల మొక్కలు , ఆయుర్వేదం మొక్కలు , భవిష్యత్తులో నీడనిచ్చే మొక్కలను ఆనందోత్సవాలతో నాటారు.తొలుత పలు డివిజన్లో ,నగర పుర వీధులలో పాఠశాల చిన్నారులు వన మహోత్సవ అవగాహన ర్యాలీ ఉల్లాసంగా నిర్వహించారు. చేతిలో పలు రకాల సందేశాలను ఇచ్చే ప్ల కార్డులను చేత పూని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్యపరిచారు. వన సంరక్షణ మన సంరక్షణ , నేచర్ కన్స్ట్రక్ట్ టీచెస్ యూ టు గ్రో, వృక్షో రక్షతి రక్షితః, చెట్లను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, వనాలు ఉంటేనే జనాలకు భవిష్యత్తు తదితర నినాదాలు ఉన్న ప్ల కార్డులతో ర్యాలీ అందరినీ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ భూమి మీద బ్రతికే మానవులతోపాటు అన్ని జీవులు ప్రాణ వాయువుతోనే జీవనం కొనసాగిస్తున్నాయని, ఆ ప్రాణవాయువును మనకు చెట్ల ద్వారానే వస్తున్నదని అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లు అయ్యేంతవరకు సంరక్షించాలని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు తమ పుట్టినరోజున తప్పనిసరిగా ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు సమాజంలోని ప్రతి ఒక్కరూ వన మహోత్సవాన్ని నిర్వహించి మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్‌కు అభినందనలు

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర న్యాయాధికారుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ కి ఖమ్మం పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ శంకర్ ప్రధాన న్యాయమూర్తి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు అదేవిధంగా ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావుతో పాటు కార్యవర్గసభ్యులు జిల్లా ప్రధాన న్యాయమూర్తికిఅభినందనలు తెలిపారు అదే విధంగా ఒకటవ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె .శరత్ కుమార్ రెడ్డి తోపాటు పలువురు న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్

ఖమ్మం, జూలై 11, ప్రభాత వార్త:
ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్. యం. సురేందర్, శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.



## బిసిల సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల**

పినపాక ప్రభాతవార్త, జూలై 11:



రాష్ట్రంలో బీసీల సాధికారత కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం అవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల పరిధిలోని ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు,పలు బిసి సంఘల నాయకులతో కలిసి మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి ల జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ ఎంతో కాలంగా వారిని రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎటువంటి సహకారం గత ప్రభుత్వాలు అందించలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే బిసి ల జనాభా ప్రాతిపదికన వారికీ ఇవ్వవలిసిన 42 రిజర్వేషన్లు ఇవ్వడానికి క్యాబినెట్ లో చర్చించి ఆర్డినెన్స్ జారీ చేసినందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోడిశాల రామనాథం,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు, పలు బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం అభివృద్ధి పథంలో ముందడుగు

**- బీసీ రిజర్వేషన్లకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం**

**- రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం: సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

కరకగూడెం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య సూచనల మేరకు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిన్న జరిగినటువంటి క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బీసీల పట్ల చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని బీసీలకు సామాజిక,ఆర్థిక రాజకీయంగా అభివృద్ధికి గట్టి పునాదిగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేశారన్నారు.ఈ నిర్ణయం బీసీ వర్గాల ప్రజలకు విద్యా ఉద్యోగాల్లో రాజకీయాల్లో న్యాయమైన ప్రాతినిధ్యం లభించేందుకు మార్గం సుగమం అన్నారు..రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని అన్నారు.రైతు బిడ్డలకు కార్మిక కుటుంబాలకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు టైగర్ రేవంత్ రెడ్డి కి క్యాబినెట్ మంత్రులు అందరికీ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి బీసీ వర్గాల ప్రజల తరపున అందరికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాజీ ప్రజా ప్రతినిధులకు బిసి వర్గాల నేతలకు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పట్ల హర్షం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 11 :



కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఎన్నికలహామీ ప్రకారం రాష్ట్రంలోని బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల అమలు చేసేందుకు రాష్ట్రక్యాబినెట్ ఆమోదం తెలపడంపట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడేవిధంగా రాజ్యాధికారంలో వాటా కల్పించే చారిత్రాత్మక నిర్ణయంగా ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం వలన సామాజిక న్యాయం మరింత బలోపేతమవుతుందని, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీలకు అవకాశాలు లభిస్తాయని, రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, డిప్యూటీసీఎం మల్లు భట్టివిక్రమార్కకు, రాష్ట్రక్యాబినెట్ మంత్రులందరికీ ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ర్యాపిడ్ ఫీవర్ సర్వే




మణుగూరు, ప్రభాతవార్త, జూలై 11 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అన్నిగ్రామాల్లో రాపిడ్ ఫీవర్‌సర్వే నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్‌రావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంబరాలు



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 11 :

స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రక్యాబినెట్ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామని ప్రకటించడంపట్ల మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ నిర్ణయం దేశభవిష్యత్ రాజకీయాలకు దిక్సూచి అన్నారు. రాష్ట్రాన్ని రోల్‌మోడల్‌గా నిలబెడుతున్న రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఈ ప్రతిష్టాత్మకమైన బిల్లుకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు శివసైదులు, యూత్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, గణేష్, సతీష్, చైతన్య, గాండ్ల సురేష్, సోమేష్‌గౌడ్, కురం రవి, పెనుగొండ సాంబ తదితరులు పాల్గొన్నారు.




## వంశీచంద్‌రెడ్డి కలిసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 11 :



సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇన్‌ఛార్జి చల్లా వంశీచంద్‌రెడ్డిని ఖమ్మం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పగిడేరులో సింగరేణి హెల్త్‌క్యాంప్



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 11 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, వైద్యఆరోగ్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పగిడేరు గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సులోచన, వైద్యసిబ్బంది రాము, కళ్యాణ్, కేవీ మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- సీపీఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 11 :




మణుగూరు మండలంతో పాటు మున్సిపాలిటీలో విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీపీఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గాల సుధాకర్‌లు అన్నారు. శుక్రవారం వారు స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విషజ్వరాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, ప్రతిగ్రామంలో మురికి కాల్వలు చెత్తాచెదారంతో నిండి కంపువాసన వస్తున్నాయని, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని అన్నారు. మండలం, మున్సిపాలిటీ అధికారులు అన్నిగ్రామాల్లో పారిశుధ్యపనులను వేగవంతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా హెల్త్‌క్యాంప్‌లు ఏర్పాటుచేయాలని, మురికికాల్వలు శుభ్రంచేయాలని, బ్లీచింగ్ చల్లాలని, దోమల నివారణకు క్లోరినేషన్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల, పట్టణ సీపీఐ నాయకులు యడారి రమేష్, వేర్పుల నరేష్, తోటా రమేష్, దశరథం పాల్గొన్నారు.

# కాయకల్ప అవార్డుకు ఎంపికైన ఇల్లందు వైద్యశాల..

ఇల్లందు అర్బన్, జులై 11, ప్రభాతవార్త:






2024-25 సంవత్సరానికి గానూ కాయకల్ప అవార్డుల ప్రకటనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు కాయకల్ప కమెండేషన్ అవార్డు లభించిందని సూపరిండెంట్ హర్షవర్ధన్ తెలిపారు. అసెస్మెంట్ కి వెళ్లిన కూడా మొదటిసారికే క్వాలిఫై అవడం చాలా అరుదైన విషయమన్నారు. సహజంగా ఉన్నత ప్రమాణాలు, సేవలు, తగినంత సిబ్బంది, నూతన ఆసుపత్రి భవనం ఉన్నవారికే ఈ అవార్డు వచ్చే అవకాశం ఉంటుందని, పూర్తి స్థాయిలో ఆసుపత్రి భవనం, సిబ్బంది లేనప్పటికీ ఉన్న సిబ్బంది బాగా కష్టపడి కాయకల్ప పరీక్ష ఎదుర్కొని విజయవంతం చేశారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారం, డీసీహెచ్ఎస్ ప్రత్యేక శ్రద్ధ, వైద్యశాల ఆర్ యంఓ రామ్ నివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి అవార్డు రావడం హర్షనీయమనీ తెలిపారు. ఇప్పటివరకు కాయకల్ప అవార్డులకు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల వెళ్లలేదని, మొదటి సారే ఈ అవార్డు రావడం సంతోషకరమన్నారు. అదేవిదంగా ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు కమెండేషన్ పద్ధతిలో రూ. లక్ష ప్రైజ్ మనీ దక్కిందన్నారు. జిల్లాలో చర్ల వైద్యశాలకు సైతం ఈ అవార్డు రావడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు మొట్టమొదటిసారిగా ఇది దక్కినందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డిసిహెచ్ఎస్ డా. రవిబాబు ఇల్లందు వైద్యశాల సిబ్బందికి అభినందించారు.

# ఫో న్లోనే స్పందించి దివ్యాంగుడుకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే జారే

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగుడు భానుచందర్**





చంద్రుగొండ ప్రభాతవార్త :

మండలంలో ఎస్టి కోటాలో మొన్న మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో తనకు రాలేదని మనో వేదనకు గురై న ఓ దివ్యాంగుడు దీన.... గాదని ఫోన్ లోనే విని స్పందించినా ఎమ్మెల్యే అతనికి ఇల్లు మంజూరు చేసి జారే అంటే జాలిగల ఎమ్మెల్యే గా మండల ప్రజలు కు వెన్నంటే ఉంటూ నిత్యం ప్రజలలో తిరుగుచు ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు పోతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం చంద్రుగొండ మండలం వెంకటాయ తండా గ్రామపంచాయతీ కరిశల బోడు గ్రామానికి చెందిన బోడ భానుచందర్ అనే దివ్యాంగుడు ఇందిరమ్మ ఇల్లు కోసం మొదట ఫేసులోనే దరఖాస్తు చేసుకొనగా దివ్యాంగుల కోటాలో ఇల్లు ఇవ్వకపోవడంతో గ్రామంలో నాయకులు వద్ద తిరిగితే రెండో దపా లో వస్తుంది అని తెలుపగా దీంతో రెండో కోట ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న క్రమంలో మండలంలో మొన్న ఓన్లీ ఎస్టీలకి మాత్రమే మరో 100 ఇల్లు మంజూరు చేయగా అందులోనూ భానుచందర్ కు అన్యాయం జరగడంతో శుక్రవారం నేరుగా స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి అధికారుల ముందు తన పరిస్థితిని వేడుకున్నాడు. చలించిన అధికారి ఆ దివ్యాంగుడు దీనస్థితిని ఎమ్మెల్యే జారేకు ఫోన్లో సమాచారం ఇవ్వగా ఫోన్లోనే స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మండల నాయకులకు ఫోన్ చేసి ఆ దివ్యాంగుడికి ఇల్లు మంజూరు చేయాలని తెలప డంతో భానుచందర్ ను కార్యాలయానికి పిలిపించి తన భార్య బోడ సునీత కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఆ దివ్యంగుడు ఆనందంతో ఎమ్మెల్యే జారకు ఫోన్లోనే కృతజ్ఞతలు తెలిపాడు. అదేవిధంగా నా సమస్యను అధికారుల మరియు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి నాకు న్యాయం జరిగేలా సహకరించిన అధికారులకు ఆ పార్టీ నాయకులకు నా కుటుంబం రుణపడి ఉంటామని భావోద్వేగానికి లోనయ్యాడు... ఇదే తరహా మొదట విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన మరో దివ్యాంగుడు ఇల్లు రాకపోవడంతో అధికారులు ఎమ్మెల్యేకు ఫోన్లో తెలపగా అతని కూడా ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు

# ప్రభుత్వ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జడ్పీ సీఈఓ నాగలక్ష్మీ

**- ఇందిరమ్మ ఇళ్ళు సందర్శణ అంతర్ పంటల విధానంలో మునగ తోటలు పెంపకంకు రైతులను ప్రోత్సహించాలి**

అన్నపురెడ్డిపల్లి, జూలై 11(ప్రభాతవార్త):






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి నాగలక్ష్మి. అన్నపురెడ్డిపల్లి మండలంలో మండల ప్రజా పరిషత్ అధికారిణి కావూరి మహాలక్ష్మి, సిబ్బందితో కలిసి శుక్రవారం విస్తృత పర్యటన చేశారు. మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించి. భూమి పూజ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ దేవాలయం ఆవరణంలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. మర్రిగూడెం, అబ్బుగూడెం గ్రామపంచాయతీల్లో డ్రైన్ అండ్ సోక్పిట్ పనులు ప్రారంభంకు భూమిపూజా చేశారు. మర్రిగూడెం గ్రామపంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలను చుశారు. నిర్మాణాలను త్వరగతిన పూర్తి చేయించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మునగ ప్లాంటేషన్ సందర్శించి. అంతర పంటల విధానంలో మునగ తోటల పెంపకంకు రైతులని ప్రోత్స హించాలాన్నారు. జడ్పీ సీఈవో వెంట ఎంపీఓ షబ్నా, ఈజీఎస్ ఏపిఓ ప్రమీళ, ఈసీ వెంకటేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీను, గ్రామపంచాయతీల సెక్రటరీలు పాష, బాలాజీ, ఫీల్డ్ అసిస్టెంట్లు అనిల్, రంగా, గ్రామపంచాయతీల పెద్దలు వీరబోయిన, నాగేశ్వరరావు, మరకాల లక్ష్మారెడ్డి, గ్రామపంచాయతీల సిబ్బంది తదితరులు ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రాయల వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ..

ఇల్లందు అర్బన్, జులై 11, ప్రభాతవార్త:



సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా కేంద్ర కంట్రోల్ కమిటీ చైర్మన్, అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ నాయకులు దివంగత నేత రాయల చంద్రశేఖర్ ప్రధమ వర్ధంతి సభ ఈ నెల 16న ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జరగనున్న ఈ సభ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు చంద్ర అరుణ మాట్లాడారు. రాయల చంద్రశేఖర్, పార్టీ జిల్లా నాయకులు గండి యాదన్న స్థూప ఆవిష్కరణ జెకే బస్టాప్ సెంటర్లో ఉంటుందని, అక్కడి నుండి ప్రదర్శనగా ఎల్లన్న భవన్ కి చేరుకొని దివంగత నేత ఎల్లన్న అమరుల స్థూపాన్ని ఆవిష్కరించుకొని అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రదీప్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కార్యదర్శి వర్గ సభ్యురాలు రాయల రమ, కేజీ రామచంద్రరావు, కెచ్చల రంగారెడ్డి, నాయిని రాజు తదితరులు ఈ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. విప్లవ అభిమానులు, ప్రజలు ఈ ప్రదర్శన, బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పూణేమ్ కుమార్, పి వై యల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పార్టీ పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, టీయుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కూనూరి వీరన్న, కోశాధికారి శ్రీరామోజి శేషయ్య, ఏరియా కమిటీ నాయకులు పిల్లి మల్లేష్, హమాలీ యూనియన్ అధ్యక్షులు ఎలేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మృతి పట్ల సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా సంతాపం



ములకలపల్లి, జూలై 11 ప్రభాతవార్త :

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు తండ్రి రాఘవులు(85) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు శుక్రవారం ఆయన నివాసానికి చేరుకుని రాఘవులు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాంబాబు, కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా రవికుమార్, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు ఊకంటి రవికుమార్, పొడియం వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, ఆదినారాయణ, రామ్మూర్తి వెంకటనర్స మ్మ, జగ్గు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాకు పోల్స్ ఎన్నికలు పరిశీలించిన తాహసిల్దార్, సీఐ, ఎంపీడీవో

దమ్మపేట రూరల్ జూలై 11 ప్రభాతవార్త:





మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మాక్ పోల్ ఎన్నికలను విద్యార్థి సంఘాల ఎన్నికలను శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.ఉషారాణి మాట్లాడుతూ మాక్ పోల్ ఎన్నిక సాధారణ విద్యార్థులకు, పెద్దలకు ఎన్నికల సరళి పై అవగాహన కల్పించామన్నారు. అలాగే పాఠశాలలోని విద్యార్థి సంఘాలు ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. మాక్ పోల్ ఎన్నికల సరళిని మండల తాహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, సీఐ నాగరాజు, ఎస్సై సాయి కిషోర్ రెడ్డిలు పరిశీలించారు. సందర్భంగా విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని వారు అభినందించారు. విద్యార్థి సంఘాల ఎన్నికలలో ఎస్ పి ఎల్, ఏబిపిఎల్ గా కె.సిద్ధార్థ్, ఎస్ కె.జాన్, సూరజ్ లు ఎన్నికయ్యారు. బాలికల ప్రతినిధిగా ఎస్. మణి దీపిక ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పాకనాటి శ్రీను, ఉపాధ్యాయులు కె.కొండలరావు, కే. మారేశ్వరావు, అత్తిలి శ్రీను, సిహెచ్ విజయ్ కుమార్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థి సంఘ నాయకులు గా ఎన్నికైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి అభినందించారు.




## ఐవైఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

అశ్వారావుపేట రూరల్, జూలై 11 ప్రభాతవార్త :



అశ్వారావుపేట మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య జిల్లా సహాయ అధ్యక్షుడు ఎస్ డి జాకీర్ మాట్లాడుతూకార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలకు అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వంపై తూర్పారబెట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్ లను రూపొందించి కార్మికుల హక్కులను కాల రాస్తుందని,తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న తరుణంలో ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోతే దశలవారీగా ఉద్యమానికి సిద్ధమవుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయల నయోమి, మనుగొండ రాజేశ్వరి, గన్నిన రామకృష్ణ, నూకవరపు విజయ్ కాంత్,వాడే రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు సంక్షేమ పథకాలు పొందేందుకు ఐడి కార్డు తప్పనిసరి

**- ఐటీడీఏ సహాయక ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజు**

**- ధర్తీ ఆబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన సదస్సు గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి**

చంద్రుగొండ ప్రభాతవార్త:





దట్టమైన అటవీ ప్రాంతాలలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలంటే తప్పనిసరిగా గుర్తింపు కార్డుల అవసరమని ప్రతి గిరిజన కుటుంబాలు వివిధ గుర్తింపు కార్డుల కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజు అన్నారు. శుక్రవారం నాడు చంద్రుగొండ మండలంలోని గుర్రంగూడెం గ్రామంలోని గ్రామపంచాయతి కార్యాలయం ఆవరణలో ఐటీడీఏ ద్వారా జరుగుతున్న ధర్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన సదస్సులో ఆయన పాల్గొని పరిశీలించారు. గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై గిరిజనులకు వివరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.... ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు మరియు గిరిజన రైతులు విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు పొందడానికి తప్పనిసరిగా వ్యక్తిగత గుర్తింపు కార్డులు అవసరమని, అందుకు ధర్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన కార్యక్రమంలో వివిధ రకాల గుర్తింపు కార్డులు తప్పనిసరని, అందులో ముఖ్యంగా సురక్ష యోజన, జనశక్తి యోజన, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఆయుష్మాన్ భారత్ కార్డు, పీఎం జన్మన్, కేవైసీ కార్డు, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్లు, మీ గ్రామస్తుల సమక్షంలోని గ్రామసభలు నిర్వహించి అందజేస్తారని, గిరిజన గ్రామాలలోని గిరిజనులకు చిన్నపిల్లల నుండి మొదలుకొని పెద్దవారి వరకు సికిల్ సెల్ అనీమియా అనే ప్రాణాంతకమైన వ్యాధి ప్రబలుతుందని ఆహార నియమాలు సరిగా పాటించకపోవడం వలన ఇటువంటి వ్యాధులు వస్తున్నాయని, ఈ వ్యాధులను పైసా ఖర్చు లేకుండా ఆయుష్మాన్ భవ కార్డు తీసుకున్న వారికి 5 లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ ద్వారా పూర్తి వైద్య చికిత్సలు చేయించుకోవచ్చని అన్నారు. ఈ గ్రామ సభలలో అందించే ప్రతి కార్డు గిరిజనుల కుటుంబాల అవసరాల నిమిత్తం ప్రతిదీ పనికి వచ్చే కార్డులని అందుకు గిరిజనులందరూ తప్పనిసరిగా కార్డులు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం బెండలపాడులో ఆరు లక్షల రూపాయల వ్యయంతో పైలట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్యానల్ ను రెడ్ కో, సోలార్ పంప్ సెట్ కంపెనీ నిధులు, ఎన్పీడీసీఎల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించి సోలార్ ద్వారా విద్యుత్ వాడకం ఎలా వినియోగించు కోవాలో రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ కో జీఎం అజయ్, సోలార్ పంప్ సెట్ కంపెనీ యజమానులు, ఎన్పీడీసీఎల్ అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ

దమ్మపేట జూలై 11 ప్రభాతవార్త:



వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గోల్డెన్ స్టార్ కొత్త వెంకటేశ్వరరావు అధికార పర్యటనలో భాగంగా , ముందుగా మల్లారం పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. స్కూల్ కి ఫాన్స్ వితరణ చేసారు. అనంతరం దమ్మపేట జ్యుడీషియల్ కోర్టు నందు త్రాగు నీటి సౌకర్యార్థం ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైయర్ ను జడ్జ్ భవాని అందజేశారు. అనంతరం గుత్తావారిగూడెం లో గల ప్రాథమిక పాఠశాల నందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల నందు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సంతోషించారు. సేవా కార్యక్రమాలు చేయడంలో వాసవి క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్ బాబు, జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ గోళ్ల రాధాకృష్ణమూర్తి, క్యాబినెట్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్ గుప్తా, బోగవల్లి రాంబాబు, పోకూరి కృష్ణ ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పసుమర్తి రాంబద్రం, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొంద్రు లలిత ఉపాధ్యాయురాలు సూర్య వేణి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, రూప్ సింగ్, గుత్తారాజా, పురుషోత్తం, చరమళ్ళ శీను గ్రామ పెద్దలు వాసవి క్లబ్ సెక్రటరీ ప్రదీప్, ట్రెజరర్ వినోద్ సభ్యులు సాయి, సురేష్, జగదీష్, మనో తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లిలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, జూలై 11(ప్రభాతవార్త):



భారతీయ జనతా పార్టీ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ జన్మదిన వేడుకను నాయకులు కార్యకర్తలు శుక్రవారం నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుక సందర్భంగా భారతీయ జనతా పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు జుబ్బురు రమేష్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి సెలబ్రెషన్ చేసుకున్నారు.పుట్టినరోజు వేడుకలో భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జరంగి కృష్ణ,భారతీయ జనతా పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల ప్రధానకార్యదర్శి నాగల్ల నర్సింహారావు,నాయకులు మొగిలి రామకృష్ణ,బన్నే శ్రీను.యన్నం శ్రీను,వెంకట్రావు,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిగొండ మృతి పట్ల సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా సంతాపం

ములకలపల్లి, జూలై 11 ప్రభాతవార్త :



తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు తండ్రి రాఘవులు(85) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు శుక్రవారం ఆయన నివాసానికి చేరుకుని రాఘవులు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాంబాబు, కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా రవికుమార్, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు ఊకంటి రవికుమార్, పొడియం వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, ఆదినారాయణ, రామ్మూర్తి వెంకటనర్సమ్మ, జగ్గు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో డబుల్ బెడ్రూం ఇళ్ళకు మౌలిక వసతులు పూర్తి

తల్లాడ, జులై 11, ప్రభాతవార్త :



ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని రేజర్ల, యాతాలకుంట, పినపాక గ్రామాల్లో నిర్మాణం పూర్తి కానీ డబుల్ బెడ్రూం



ఇళ్ళను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి కృషితో ప్రత్యేక శ్రద్ధతో మౌలిక వసతులు రోడ్లు, కరెంట్, డ్రైనేజి, మంచినీటి సదుపాయాలు అన్ని పూర్తి చేశారు. గతంలో గ్రామ సభల ద్వారా లబ్దిదారులను ఎంపిక జరిగిన సందర్భంగా ఆ లబ్దిదారులకు ఇల్లు నెంబర్ వారీగా ఆయా లబ్దిదారులకు కేటాయించాలని ఎమ్మెల్యే కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా, తల్లాడ ఆర్ఐ భాస్కరరావు, స్థానిక నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని ఇద్దరినీ అన్నం ఫౌండేషన్‌కు తరలించిన వైరా ఏసిపి రెహమాన్

వైరా జులై 11 ప్రభాతవార్త:

వైరా పట్టణ పరిధిలో మతిస్థిమితం కోల్పోయి రోడ్డుపై భిక్షాటన చేస్తూ తిరుగుతున్న మహిళ ను ఒక వ్యక్తిని వైరా ఏసిపి రెహమాన్, ఎస్సై రామారావు చేరదీసి, సపర్యలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి భిక్షాటన చేస్తూ జీవితం కొనసాగిస్తు అన్న ఇద్దరినీ రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రహదారి పక్కన నిద్రిస్తు చిరిగిన బట్టలు, పెరిగిన జుట్టుతో రోడ్లపై తిరుగుతుంటే పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి కడుపునిండా భోజనం పెట్టారు. ఆ ఇద్దరి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా వాళ్లు మాట్లాడిన బాష అర్థం కాలేదని



ఏసీపి రెహమాన్ తెలిపారు. అన్నం ఫౌండేషన్ అనాథ ఆశ్రమంకి తరలించారు. స్థానికులు ఏసీపీ రెహమాన్ నీ ఎస్సై రామారావుని మరియు సిబ్బందిని అభినందించారు.

## పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

వైరా(జులై 11) ప్రభాతవార్త:

మండల పరిధి లోని పాలడుగు, గొల్లనపాడు గ్రామాల్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారిచే ఆ సంస్థ చైల్డ్ కేర్ సెంటర్లకు చెందిన సుమారు 147 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ఎస్సై పి. రామారావు, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మానియేల్ చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి ఎదగాలని విద్యార్థినీ విద్యార్థులకు




సూచించారు. ఈ కార్యక్రమంలో డే కేర్ సెంటర్ ఇన్చార్జి మోదుగు వినోద్ కుమార్, రోజమ్మ, సంస్థ సిబ్బంది మురళీకృష్ణారెడ్డి, సతిష్, టీచర్లు రాజేష్, మహబూబ్బి, మణి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌కు కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో పాలభిషేకం

**- ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీల అభివృద్ధికి పెద్దపీట**

**- మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య**

కామేపల్లి, జూలై 11 ప్రభావార్త:

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోట ఇవ్వాల ని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంతో కామేపల్లి మండ ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ కు కాంగ్రెస్ బిసి సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్ల య్య సారధ్యంలో పాలాభిషే కం నిర్వహించారు. ఈ సంద ర్భంగా చల్ల మల్లయ్య మాట్లా డుతూ రాష్ట్రంలో 70 శాతం పైగా ఉన్న బీసీలకు గత ఏ ప్రభుత్వాలు, ఏ రాజకీయ పార్టీలు ఇంత శాతం రిజ ర్వేషన్ కల్పించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల



పక్షపాతిగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవండ్ల రామకృష్ణ, బండి నరసరావు, ఏ రాందాస్, భూక్యా సీతా రాములు, కమటం వెంకటేశ్వ ర్లు, చామంతుల విశ్వనాథం, వరి కొల్లు సైదులు, బొడ్డు లక్ష్మీనారాయణ, ఏ. శివ గోపి సత్యనారాయణ, కే. రాములు, గుడివాడ శ్రీను, అజ్మీర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరు ముద్దు... ఇద్దరు హద్దు...

**- డాక్టర్లు నెల్లూరి చందన, శిరీష**

కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:

ఒక్కరు ముద్దు... ఇద్దరు హద్దు అని డాక్టర్లు నెల్లూరి చందన, శిరీష అన్నారు. కామే పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరో గ్య కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం ను పురస్కరించు కొని శుక్రవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జనాభా పెరుగుదల అభివృద్ధికి అడ్డుగోడగా నిలు స్తుంది అన్నారు. చిన్న కుటుం బం చింతలేని కుటుంబం అ న్నారు. పెద్ద కుటుంబం వలన ప్రయోజనం శూన్యమన్నారు. కుటుంబ నియంత్రణ పై ప్రతి ఒక్కరు




అవగాహన అలవ ర్చుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో హెచ్ ఈ ఓ కె. వెంక టేశ్వర్లు, సూపర్వైజర్ డి. రాధా కృష్ణ, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొ న్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మందా కృష్ణ హాజరయ్యే ఖమ్మం సభకు భారీగా తరలిరండి

తల్లాడ, జులై 11, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి ఇచ్చిన హామీను వెంటనే నెరవేర్చాలని గొల్లమందల ముత్తారావు డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు ఎక్కిరాల నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం మండల కేంద్రమైన తల్లాడలో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముత్తారావు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 13న మందా కృష్ణ మాదిగ హాజరయ్యే ఖమ్మం సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ తల్లాడ మండల ఇంఛార్జి కోట బలరాం మాది, ఎంఆర్‌పిఎస్ కల్లూరు మండల ఇంఛార్జి దారెల్లి వెంకటేశ్వర్లు మాదిగ, విహెచ్‌పిఎస్ తల్లాడ మండల ఇంఛార్జి యన్నం సీతమ్మ, కోఇంఛార్జి మోదుగు కృష్ణ, ఎంఆర్‌పిఎస్ తల్లాడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్కిరాల నాగరాజు మాదిగ, పూర్ణకంటి వెంకటేశ్వర్లు మాదిగ, రమేష్ మాదిగ పాల్గొన్నారు.

## వంశీచంద్‌రెడ్డిని కలిసిన నాయకులు తుమ్మలపల్లి

తల్లాడ, జులై 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఇంఛార్జి వంశీచంద్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ కలిశారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌తో పాటు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి, పలు విషయాలపై చర్చించారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాలు గెలిచేలా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయనను కలిసిన నాయకులకు సూచించారు.

## ఈవోపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

**- అధ్యక్ష కార్యదర్శులు రామమూర్తి, కోటాచారి**



కారేపల్లి జూలై 11 ప్రభాతవార్త : భద్రాచల రామాలయ ఈవో లాలుకోట రమాదేవిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కారేపల్లి పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటా చారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారేపల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ రాములవారి దేవాలయ కార్యనిర్వహణ అధికారి లాలుకోట రమాదేవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి దేవాలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ దేవాలయ భూములను పరిరక్షించాలనే క్రమంలో అక్రమంగా భూములను ఆక్రమించుకున్న వారితో మాట్లాడుతున్న సందర్భంగా ఆక్రమణ దారులు దాడి చేయటం సరైంది కాదన్నారు. అన్యాయంగాఈఓ పై దాడి చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. నిబద్దతో పనిచేస్తున్న మహిళ అధికారిపై దాడి ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

## పెనుబల్లి సిహెచ్‌సికు ప్రశంసా అవార్డు

**పెనుబల్లి, జూలై 11, ప్రభాతవార్త :**

పెనుబల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రికి ప్రశంసా అవార్డు ప్రకటించారు. 2025 మే లో ఆసుపత్రిలో వివిధ భాగాలలో దవాఖానాలో రోగులకు మెరుగైన వసతులు కల్పించడం, పరిశుభ్రతపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించడం లో భాగంగా నిర్వహించిన సర్వేలో రాష్ట్రస్థాయిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పెనుబల్లి ఆసుపత్రికి ప్రశంస అవార్డును ప్రకటించారు. ఇందుకు గాను హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ ఎన్ కిరణ్ కుమార్, ఆర్ఎంఒ వీఆర్వి స్రవంతి, డాక్టర్స్ ను, నర్సింగ్ సూపరెండెంట్ వై రాజరాజేశ్వరి, ఇతర సిబ్బందిని డాక్టర్ రాజశేఖర్ డిసి హెచ్ఎస్,



ఆసుపత్రి సిబ్బందిని సత్తుపల్లి శాసనసభ సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి అభినందించారు.

## లంకాసాగర్ ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టుకు నీరు విడుదల

**పెనుబల్లి, జూలై 11, ప్రభాతవార్త :**

పెనుబల్లి మండలం, లంకాసాగర్ గ్రామంలో గల లంకాసాగర్ ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువ ద్వారా ఆయకట్టుకు శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నీరు విడుదల చేశారు. ఆయకట్టుకు ఎమ్మెల్యే నీరు విడుదల చేయడం పట్ల రైతు సోదరుల్లో ఆనందోత్సాహలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లోఇరిగేషన్ అధికారులు ఈఈ, డీఈ, జేఈ, ఏఈ, పెనుబల్లి, కల్లూరుఎఎంసి చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు, ఖమ్మం అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వంకాయలపాటి



వెంకటేశ్వరరావు, చిన్న స్వామి, టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతారాములు,మాధవ రెడ్డి, లంకాసాగర్ కాంగ్రెస్ నాయకులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమాల ప్రతిఫలమే 42 శాతం క్యాబినెట్ నిర్ణయం...

- సంబరాలు చేసుకున్న బీసీ నేతలు...
- బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

**సత్తుపల్లి జూలై 11 ప్రభాతవార్త:**



సమాజంలో బీసీ కులాల సంఖ్య అత్యధికంగా ఉన్న రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా కానీ 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎంతో కాలంగా బీసీ సంఘాలు చేస్తున్న ఉద్యమాలు నేటికి ఓ దశ కు చేరుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ సమావేశం 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించి బీసీలకు తీపి కబురు చెప్పింది. ఈ సందర్భంగా బీసీ సంఘాలు ముఖ్య నేతలు శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో గల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రాంతీయ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సిపిఐ పార్టీ నాయకులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా బీసీ సంఘాలు చేస్తున్న ఉద్యమాల ఫలితంగానే నేడు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ యొక్క నిర్ణయాన్ని తీసుకుందని వారు తెలిపారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకోవటం బీసీ సంఘాలుగా స్వాగతిస్తున్నామని, తెలంగాణ బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటుందని శ్రీనివాస్, ఆదినారాయణ లు తెలిపారు. అనంతరం బీసీ సంఘ కార్యాలయం ముందు బీసీ సంఘ నేతలు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోచల్లారి వెంకటేశ్వరరావు, చింతలపాటి సత్యనారాయణ, తోట సుజలారాణి, కమలపాషా, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, కంటే అప్పారావు ,వినుకొండ కృష్ణ, విరివాడ నాగభూషణం, టోపీ శ్రీను, షరీఫ్, దుస్సా వెంకటేశ్వర్లు, క్రీ కమలాకర్ ,మల్లెల శ్రీనివాస్, పామర్తి నాగేశ్వరరావు, మార్బుల్ రామకృష్ణ ,మరీదు ప్రసాద్, అనేకమంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంలో ఉచిత వైద్య శిబిరం...

- శిబిరాన్ని ప్రారంభించిన... డాక్టర్ మట్టా

**సత్తుపల్లి జూలై 11 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం లోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో బాగం గా వైద్య, ఆరోగ్య శాఖ వారి సహకారం తో మున్సిపల్ కమిషనర్ కే నర్సింహంఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన " ఉచిత వైద్య శిబిరం ను, ఒక డాక్టర్ గా స్వయంగా పారిశుధ్య కార్మికులకు వైద్య చికిత్స లు చేసి వారికి కావలసిన మందులను ఉచితంగారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా




దయానంద్ అందజేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సీతారాం, గంగారం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అవినాష్, మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు వల్లగుళ్ళ నరసింహ రావు, కమల్ పాషా, పింగళి సామ్యూల్ సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, ప్రభుత్వ డాక్టర్స్, వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలునాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి...

- హైస్కూల్లో మొక్కలు నాటిన ఎంపీడీవో

**సత్తుపల్లి జూలై 11 ప్రభాతవార్త :**



మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని సత్తుపల్లి ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కిష్టారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో నేరేడు ఉసిరి సీతాఫలం తదితర మొక్కలను ఎంపీడీవో నాటారు. ప్రభుత్వ స్థలాల్లో, ఖాళీ ప్రదేశాల్లో , ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఎంపిడిఓ నాగేశ్వరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టీ కృష్ణ, ఏపీవో బాబురావు, హై స్కూలు యుపిఎస్ హెడ్మాస్టర్లు సమద్, ప్రభుదాస్, పంచాయతీ కార్యదర్శి ఎం వి రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి పంచాయతీ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు హాజరైన వారిలో ఉన్నారు.




## రేణుకా చౌదరి ని కలుసుకున్నకల్లూరు ఏఎంసి చైర్మన్, మండల కాంగ్రెస్ నాయకులు

**కల్లూరు, జూలై 11, ప్రభాతవార్త:**



ఖమ్మం ఆడబిడ్డ, రాజ్యసభ సభ్యురాలు, ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి ని శుక్రవారం ఖమ్మంలో వారి నివాసంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ తో పాటు కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజచౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, భాగం ప్రభాకర్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఆశీర్వాదం తీసుకున్నారు.

## నాగార్జునసాగర్ కాలువకు నీళ్లు వదిలి రైతులకు న్యాయం చేయాలి

- ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ

కమిటీ సభ్యులు పసుమర్తి చందర్రావు

**కల్లూరు, జూలై 11, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ కాలువకు నీళ్ల వదిలి రైతులకు న్యాయం చేయాలని ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కమిటీ సభ్యులు పసుమర్తి చందర్రావు అన్నారు. కల్లూరులో రైతు పక్షం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన రైతుల పక్షాన మాట్లాడుతూ కల్లూరు మండలంలో రైతులు వర్షాన్ని నమ్ముకొని రెండు వారాలు ముందుగా దుక్కులు దున్నుకొని కరివేత చల్లగా రుతుపవనాలు వెనక్కు వెళ్లడంతో నాగార్జునసాగర్ కాలవ ఆయకట్టున ఉన్న రైతుల వరి పొలాలు నీళ్ల లేక ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర రైతులకు కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్నరకం వరి ధాన్యానికి క్వింటాకు 500 బోనస్, రైతుబంధు ఇలా చాలా రకాలుగా రైతులకు మేలు చేసారని ఖమ్మం జిల్లాలోనే వరి ఎక్కువగా పండించే కల్లూరు మండలంలో సుమారు 33 వేల ఎకరాలు (ఇందులో 80 వరి పండించే రైతులే అధికం) ఇప్పుడు నీళ్ల లేక వరి పొలాలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని, రైతులకు ఇంత మేలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల వరి పొలాలు ఎండిపోకుండా ఉండాలని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక మండలం నివాసి, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లకు పత్రిక ముఖంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీళ్ల వదిలాలని రైతుల పక్షాన విన్నవించుకుంటూ అలానే కల్లూరు మండలంలో రైతులు యూరియా కొరతతో కొంత మేర ఆవేదనకు గురవుతున్న నేపథ్యంలో రైతులకు సరిపడా యూరియాను కూడా అందుబాటులో ఉంచాలని పత్రికా సమావేశం లో రైతుల పక్షాన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ జెడ్పిటిసి షేక్ యాకూబ్ అలీ, కల్లూరు మాజీ సర్పంచ్ బంకా బాబు, నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు కళ్యాణ వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి వెంగళరావు, సత్తెనపల్లి చిన్న కన్నయ్య, యాస శ్రీకాంత్, కుసునూరు బాల నాగేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, గుండ్ల రవీంద్ర, కిష్టంశెట్టి కొండలు, అబ్బూరి శ్రీను, షేక్ మైబు, మారబోయిన శ్రీను, దొంగల కృష్ణ, కర్నాటి పిచ్చిరెడ్డి, దాసరి వెంకటేశ్వరరావు, షేక్ యూసుబ్, కుంచాల గురవయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది



నేలకొండపల్లి, జూలై 11 (ప్రభాతవార్త) :

ప్రపంచ జనాభా దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి నందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మంగళ , డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ , డాక్టర్ ఎన్ .నాగమణి, డాక్టర్ ఎండి సనా, హెచ్ఈఓ వీరన్న, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేశ్వరపురం ప్రభుత్వ హాస్టల్లో 60 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు



నేలకొండపల్లి, జూలై 11 (ప్రభాతవార్త) :

ప్రస్తుత వర్షాకాలం సీజన్ దృష్ట్యా రాజేశ్వరపురం గ్రామం లోని ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహం నందు శుక్రవారం బోదుల బండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గీత ఆధ్వర్యంలో దాదాపు 60 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు రమేష్ బాబు, బేబీరాణి, అశోక్, సిస్టర్స్ విజయనిర్మల, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# పామాయిల్ సాగు ఎంతో లాభదాయకం..

**- మండల ఏవో రామడుగు వాణి**




కూసుమంచి, జూలై 11 (ప్రభాతవార్త) :

పామాయిల్ సాగు ఎంతో లాభదాయకమని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో ఏవో వాణి రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పామాయిల్ పంట సాగుపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పంటల సాగులో ఎదుర్కొంటున్న కూలీల కొరతను అధిగమించవచ్చని, కోతుల బెడద కూడా ఉండదని ఒక ఎకరా వరి పండించడానికి సరిపడ నీటితో మూడు ఎకరాల పామ్ ఆయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలిపారు. ఒకసారి మొక్కలు నాటితే 25 నుండి 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే పంట అని, మార్కెటింగ్ అవకాశాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ పంట ప్రాముఖ్యతను సంతరించుకున్నందున ప్రభుత్వం మొక్కలపైన, డ్రిప్పు విధానంపై సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. అనంతరం నత్రజని ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియాను వాడవలసిన మోతాదు కంటే ఎక్కువగా వాడుతున్నారని, ఈ విధంగా చేయడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని సూచించారు. వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, పంటలు దిగుబడి పైన ప్రభావం చూపుతుందని తెలియజేశారు. సంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వంటి ప్రత్యామ్నాయాలు ఉన్నాయని తెలియజేశారు. అనంతరం జీవన ఎరువులపై రైతులకు అవగాహన కల్పించారు. భాస్వరం కరిగించే బ్యాక్టీరియా పనిచేసే విధానాన్ని, వాడే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, రవీందర్, పంచాయతీ కార్యదర్శి రవిశంకర్, రైతులు పాల్గొన్నారు.

# నేడు కొత్తకొత్తూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా బంద్



నేలకొండపల్లి, జూలై 11 (ప్రభాతవార్త) :

ఈనెల 12వ తేదీన కొత్త కొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే. రామారావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో విద్యుత్ ఏఈ కే. రామారావు మాట్లాడుతూ కొత్తకొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు, చెట్టు కొమ్మలు కొట్టుట చేయనున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. దీని వలన నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, తిరుమలాపురం, పాతకొత్తూరు, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రపురం, అనంతనగర్, కోర్లగూడెం గ్రామాలకు శనివారం ఉదయం గంటలు 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సరఫరా విషయంలో జరుగుతున్న అసౌకర్యాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**




నేలకొండపల్లి, జూలై 11 (ప్రభాతవార్త) :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి సూచనల మేరకు శుక్రవారం నేలకొండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్ రావు, కొత్తకొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడీఏ సరితకు డీపీడీగా ఉద్యోగోన్నతి..

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆత్మా డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్గా బదిలీ**



కూసుమంచి, జూలై 11 (ప్రభాతవార్త) :

కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా పని చేస్తున్న సరిత బదిలీ అయ్యారు. శుక్రవారం వ్యవసాయ శాఖ వర్గాలు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఏడీఏ సరిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆత్మా డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా ఉద్యోగోన్నతి పొందినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా రైతుశిక్షణ కేంద్రంలో ఏడీఏగా పనిచేస్తున్న సతీష్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు.




# సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి.!

**- సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ**

తిరుమలాయపాలెం, జూలై 11 (ప్రభాతవార్త):



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిరుమలాయపాలెం మండల మహాసభను జయప్రదం చేయాలని, సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో శనివారం ఉదయం 09 గంటలకు మండల మహాసభ నిర్వహించబడుతుందని, ఈ మండల మహాసభకు కొక్కిరేణి గ్రామం అంతా ముస్తాబయింది తెలిపారు. ఎర్ర తోరణాలతో గ్రామం స్వాగతం పలుకుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు దండి సురేష్, జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు దంతాల బాలరాజు, చీమ రామకృష్ణ, ఇంటూరి వెంకటేశ్వర్లు, చావా వెంకట్రావు, జిల్లా మండల ముఖ్య నాయకులు పాల్గొంటారని మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# యువతకు సరైన నైపుణ్యాలు ఎంతో అవసరం

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 11 (ప్రభాతవార్త) :



యువతకు సరైన నైపుణ్యాలు ఎంతో అవసరమని, అందుకు అవసరమైన విద్యను అందిస్తే భారత్ సూపర్ పవర్గా ఎదుగుతుందని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక జనాభాను కలిగి ఉన్న భారతదేశం పాపులేషన్ డివిడెండ్ను ఆర్థిక వృద్ధికి, సామాజిక అభివృద్ధికి ఒక చోదక శక్తిగా మార్చుకోవడంలో పలు సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. పాపులేషన్ డివిడెండ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఒక సమగ్ర కార్యాచరణ అవసరమన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, కార్మిక హక్కులు, మహిళా సాధికారత, డేటా ఆధారిత విధాన రూపకల్పన వంటి అనేక అంశాలలో కొన్ని సంస్కరణలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు ఎన్. వెంకన్న, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర్ రెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.కోటి వ్యయంతో మొబైల్ హాస్పిటల్, అంబులెన్స్ సేవలు ప్రారంభం

**-మావోల ఇలాఖాలో ప్రారంభించిన అధికార యంత్రాంగం**

**-పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం, జిల్లా కలెక్టర్, ఎస్పీ**







చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో శుక్రవారం మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్స్ సేవలను ప్రారంభించడం జరిగింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో పాటు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులు హాజరయ్యారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్‌ను నిర్మించడం జరిగిందని తెలియజేశారు. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుసారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కొనియాడారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం, కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని, కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా రహదారిని మరియు ఇప్పుడు ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందని అన్నారు. ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ, అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తున్నదని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ .. ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం, భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు. ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఈ. శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

**-మరో రెండు అడుగులు పెరిగి మూడు రోజులు**

**నిలకడగా గోదావరి ప్రవాహం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుంది. ఎగువ నుంచి వస్తున్న వరద తాకిడి వలన గురువారం రాత్రి 28.1 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టం శుక్రవారం రాత్రి 7 గంటలకు 37.6 అడుగులకు చేరుకుంది. అదేవిధంగా రాత్రి 9 గంటలకు 38.2 అడుగులకు చేరుకుంది. కాగా ఎగువన కాళేశ్వరం వద్ద నీటి ప్రవాహం నిలకడగా ఉండగా ... భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మరో రెండు అడుగులు పెరిగి తగ్గడం జరుగుతుందని, ఈ నీటిమట్టం మరో మూడు రోజులు నిలకడగా ఉంటుందని సీడబ్ల్యూసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో మరలా ఎగువన భారీ వర్షాలు కురిస్తే నీటిమట్టం పెరిగి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంటుందని తెలియజేశారు.



# బఫర్ జోన్‌లో బహుళ అంతస్తు...

- అనుమతులు లేకుండానే నిర్మాణం
- నోటీసులు ఇచ్చినా ఆగని వైనం
- బఫర్ జోన్ అని చెప్పినా వినని ప్రబుద్ధులు
- ఐదుసార్లు నోటీసులు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి







కొత్తగూడెం, జూలై 11 – ప్రభాతవార్త:

'అది బఫర్ జోన్... ప్రమాదపుటంచున నిర్మాణాలు కట్టవద్దు... భవిష్యత్తులో మరింత ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి... వాగులు, నాళాలు, కాలువలు కబ్జా చేయవద్దు... అని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తున్నా కానీ ఎవరూ మాట వినడం లేదు. తమ ఇంటి పక్కన కొంచెం జాగా కనిపిస్తే చాలు వెంటనే జరుపుకొని తమలో కలుపుకునే రకాలు ఇప్పుడు తయారవుతున్నారు. బహుళ అంతస్తు పక్కనే మొర్రేడువాగు కాలువ ఉంది... భారీ వర్షాలు కురిస్తే ఆ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది... అయినా నిబంధనలను అతిక్రమించి ఓ వ్యక్తి ఏకంగా బహుళ అంతస్తు నిర్మాణాలు కట్టేశారు. ఇదేమిటని అధికారులు ప్రశ్నించినా కానీ మాట వినడం లేదు. దీనిపై కొంతమంది కోర్టుకు వెళ్లారు.. కానీ సదరు వ్యక్తులు తగ్గేదే లే అన్నట్లుగా... ప్రవర్తిస్తున్నారు...' ఇదేదో జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న మాట కాదండోయ్... జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీలో జరుగుతున్న తతంగం...

**– బఫర్ జోన్‌లో బహుళ అంతస్తు...**

బఫర్ జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని ప్రభుత్వం తాజాగా హైడ్రాను తీసుకొచ్చింది. అయితే ఎలాంటి అనుమతులు లేకుండానే కొంత మంది బఫర్ జోన్‌లో కూడా బ్రహ్మాండంగా నిర్మాణాలు చేసేసుకుంటున్నారు. ఇదే కోవలో శ్రీనగర్ పంచాయతీ పరిధిలో మొర్రేడువాగు పక్కన కనీసం పది అడుగుల దూరం, వంద మీటర్ల దూరం కూడా లేకుండానే ఇంటి నిర్మాణాలు చేసేస్తున్నారు. ఇదేమిటని అడిగితే నా ఇష్టం... నా జాగా.. అని సమాధానాలు చెప్పేస్తున్నారు. అయితే కొంత మంది అధికారులు మాత్రం వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంత దర్జాగా బహుళ అంతస్తుతో పాటు వాగు పక్కన జాగా వదలకుండా లిఫ్టు సైతం కట్టేసుకున్నారు. దీనిపై అధికారులకు చెప్పినా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు కొంత మంది కోర్టును సైతం ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందంటే మీరే ఆలోచించండి... సమస్య ఏ మేరకు ఉందో అని పలువురు అధికారులను నిలదీస్తున్నారు.

**– నోటీసులకే పరిమితమైన అధికారులు...**

బఫర్ జోన్‌లో ఇంటి నిర్మాణంపై సదరు అధికారులు నోటీసులు జారీ చేస్తున్నామని చెప్తున్నారు.. అయితే నోటీసులు ఇచ్చి తమ పని అయిపోయిందిలే అని అనుకుంటున్నారే తప్ప అసలు నోటీసు ఇచ్చిన తర్వాత ఎందుకు నిర్మాణం ఆపడం లేదు... అసలు కారణాలు ఏంటని ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఐదు సార్లు నోటీసులు ఇవ్వాలని తెలిసిన అధికారులకు ఒక్క సారైనా ఎందుకు నిర్మాణం ఆపించే ప్రయత్నం చేయలేదంటూ పలువురు నిలదీస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే అధికారులు వచ్చి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొని వెళ్తున్నారే తప్ప అసలు ఆ ఇంటి నిర్మాణాన్ని ఎందుకు ఆపు చేయించలేకపోతున్నారని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి బఫర్ జోన్‌లో ఇలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

**– ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు...**

బఫర్ జోన్ అంటేనే ప్రమాదం పొంచి ఉందని అర్థం. ప్రమాదం కొని తెచ్చుకోవద్దు... జాగ్రత్తగా ఉండండి... అంటూ ప్రభుత్వమే బఫర్ జోన్‌లో నిర్మాణాలు కూల్చివేస్తుంటే కొంతమంది అధికారుల కక్కుర్తితో, మరికొంత మంది అక్రమార్కుల అత్యాశతో అమాయకులు బలవుతున్నారని చెప్పక తప్పడం లేదు. బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలకు భవిష్యత్తులో ఏదైనా జరిగితే ప్రాణనష్టం, ఆస్తినష్టం కూడా జరిగే ప్రమాదం లేకపోలేదు. అయితే ముందే ఇవన్నీ గుర్తించి హెచ్చరికలు చేస్తున్నా కానీ ఎందుకు నిర్మాణాలు ఆపడం లేదు, బఫర్ జోన్‌పై జిల్లా అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలపై యాక్షన్ తీసుకోవాలని, మున్ముందు ఇలాంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**– ఐదు సార్లు నోటీసులు ఇచ్చాం : పంచాయతీ కార్యదర్శి వివరణ...**

ఈ విషయంపై శ్రీనగర్ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా... తాము ఆ బిల్డింగ్‌కు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదు. అదే విధంగా తాము ఇప్పటి వరకు ఐదు నోటీసులు జారీ చేశాము. ఇదే కాకుండా కొంత మంది ఈ బిల్డింగ్ విషయమై కోర్టుకు పోవడం కూడా జరిగింది.